తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
08 ఆగస్టు 2026

# నారాయణపేట చేనేతకు దేశ, విదేశాల్లో విశేష ఆదరణ

- చేనేత సంప్రదాయాన్ని భావితరాలకుఅందించాలి
- జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో జిల్లాకలెక్టర్ పిలుపు
- యువత ఆధునిక మార్కెటింగ్,ఈ-కామర్స్ అవకాశాలనుసద్వినియోగం చేసుకోవాలి



**నారాయణపేట జిల్లా బ్యూరో ఆగస్టు 7(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా అంటే దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన జీఐ ట్యాగ్ కలిగిన నారాయణపేటచేనేత చీరలేనని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు. చేనేత వృత్తి జిల్లాకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందని, ఈ గొప్ప సంప్రదాయాన్ని భావిత రాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొ న్నారు.జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో చేనేత జౌళిశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని చేనేత కార్మికులకు శుభా కాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో తాను బాధ్యతలు స్వీకరిం చిన అనంతరం నారాయ ణపేట,కోటకొండ, జాజాపూర్ తదితర ప్రాంతాల్లోని చేనేత కుటుంబాలను సంద ర్శించి వారి పనితీరును స్వయంగా పరిశీ లించినట్లు తెలిపారు. చేనేత కార్మికుల ప్రతిభ, నైపుణ్యం అభినం దనీయమని,వారు తయారు చేసిన చీరలను తాను కూడా కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.చేనేత రంగా నికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ అండగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం చేనేత రంగం పలు సవాళ్లను ఎదుర్కొంటున్న ప్పటికీ, నారాయణపేట చేనేత ఉత్పత్తులకు దేశ, విదేశాల్లో విశేష ఆదరణ ఉందన్నారు. ఇండోనేషియా, మలేషియా తదితర దేశాల నుంచి ఆన్‌లైన్ ద్వారా నారాయణపేట చీరలకు ఆర్డర్లు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ అవకాశాలను మరింత విస్తరించేందుకు మార్కెటింగ్, ఈ-కామర్స్ వేదికలను సమర్థ వంతంగా వినియోగించుకోవాలని సూచిం చారు. చేనేత కుటుంబాల యువతను గుర్తించి వెబ్ సైట్ నిర్వహణ, ఫోటోగ్రఫీ, సోషల్ మీడియా మార్కె టింగ్, డిజిటల్ విక్రయాలపై ప్రత్యేక శిక్షణ అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందు కోసం హైదరాబాద్, మధురై తదితర ప్రాంతాలకు శిక్షణ కోసం పంపించే ప్రణా ళికను రూపొందించినట్లు వెల్లడించారు.

**మహిళా సంఘాల భాగస్వామ్యంతో మార్కెటింగ్‌కు ప్రాధాన్యం...**

మహిళా సంఘాల ద్వారా ఉత్తమ చేనేత ఉత్పత్తులను ఎంపిక చేసి ఆన్‌లైన్ విక్రయా లకు ప్రోత్సహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. దీంతో చేనేత కార్మికులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుం టామని చెప్పారు.

మిగతా 6లో..

# జూరాలకు పోటెత్తిన కృష్ణమ్మ... 26 గేట్లు ఎత్తివేత..

- శ్రీశైలానికి భారీగా వరద విడుదల!



**జోగులాంబ గద్వాల, ప్రతినిధి,జులై 7 (జనంసాక్షి):** ఎగువ నుండి కృష్ణానదికి నిలకడగా వరద వస్తుండడంతో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు పూర్తి స్థాయి వైపు పయనిస్తోంది.ప్రస్తుత జలమట్టం: 317.89 మీటర్లు,ప్రస్తుత నిల్వ: 4.689 టీఎంసీ,స్థూల సామర్థ్యం, 8.396 టీఎంసీ,పూర్తి సామర్థ్యం FRL: 318.516 మీ: 9.657 టీఎంసీ,గత 24 గంటల్లో నీటిమట్టం 30 సెం.మీ పెరిగింది. పూర్తి స్థాయికి ఇంకా 0.627 మీటర్ల దూరంలో ఉంది.ఇన్ ఫ్లో – అవుట్ ఫ్లో ప్రాజెక్టులోకి వస్తున్న నీరు: 2,20,000 క్యూసెక్కులు,దిగువకు విడుదల: 2,13,577 క్యూసెక్కులు,స్పిల్‌వే 26 గేట్ల ద్వారా: 1,79,816 క్యూసెక్కులు,పవర్ హౌస్ ద్వారా: 29,966 క్యూసెక్కులు వదులుతున్నారు.అధికారుల చర్యలు,ప్రాజెక్టు ఇంజనీర్లు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఇన్ ఫ్లో పెరిగితే మరిన్ని గేట్లు ఎత్తేందుకు సిద్ధంగా ఉన్నారు. జూరాల నుండి విడుదలవుతున్న నీరు నేరుగా శ్రీశైలం ప్రాజెక్టుకు చేరుతుంది.

**ప్రజలకు సూచన:** కృష్ణా నది పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. నది ఒడ్డుకు, లోతట్టు ప్రాంతాలకు వెళ్లవద్దు. పశువులను, వాహనాలను నది సమీపంలో ఉంచవద్దని జోగులాంబ గద్వాల జిల్లా యంత్రాంగం విజ్ఞప్తి చేసింది. గత వారం రోజులుగా కృష్ణా బేసిన్ లో వరద కొనసాగుతుండడంతో రైతుల్లో సాగుపై ఆశలు చిగురిస్తున్నాయి.

# కొత్తూర్ (డి)లో యథేచ్ఛగా అక్రమ మట్టి దందా

- అనుమతులు లేకుండానే గుట్టల తవ్వకం.. ప్రైవేట్ వెంచర్లకు మట్టి తరలింపు
- ప్రభుత్వ ఆదాయానికి గండి.. చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్

**కోహీర్, ఆగస్టు 7 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని కొత్తూర్ (డి) గ్రామంలో అక్రమ మట్టి తవ్వకాలు, రవాణా యథేచ్ఛగా కొనసాగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా కోట్ల రూపాయల విలువైన మట్టిని ప్రైవేట్ వెంచర్లకు తరలిస్తూ అక్రమార్కులు భారీగా లాభాలు పొందుతున్నట్లు వారు పేర్కొంటున్నారు.

మిగతా 11లో..

# బాధితులకు అండగా... భరోసా కేంద్రం

- నాలుగేళ్లుగా మహిళలు, చిన్నారులకు సమన్వయంతో సేవలు
- మరింత సమర్థవంతంగా సేవలందించాలి: అదనపు ఎస్పీ ది విక్రాంత్ కుమార్ సింగ్



**మెదక్ బ్యూరో, ఆగస్టు 7 (జనంసాక్షి):** మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల్లో బాధితులకు అండగా నిలుస్తూ.. వారికి అవసరమైన సహాయాన్ని ఒకే వేదికపై అందిస్తున్న భరోసా కేంద్రం నాలుగో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ హాజరై కేక్ కట్ చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాలుగా భరోసా కేంద్రం మహిళలు, చిన్నారులపై జరిగిన నేరాల బాధితులకు అండగా నిలుస్తూ, వారికి అవసరమైన కౌన్సెలింగ్, న్యాయ సహాయం, వైద్య సహాయం, పునరావాస సేవలను సమన్వయంతో అందిస్తోందన్నారు. బాధితులు నేరం జరిగిన తర్వాత ఎదుర్కొనే మానసిక ఒత్తిడి, భయాందోళనలను అధిగమించేలా వారికి ధైర్యం కల్పించడంతో పాటు, న్యాయం పొందే వరకు అవసరమైన సహకారం అందించడం భరోసా కేంద్రం ప్రధాన లక్ష్యమన్నారు.

బాధితుల గోప్యత, గౌరవానికి ప్రాధాన్యతనిస్తూ సున్నితమైన విధానంతో వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. బాధితులకు సత్వర సహాయం అందేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేయాలని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే సేవా దృక్పథంతో మరింత సమర్థవంతంగా పనిచేస్తూ.. బాధితులకు వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించాలని అదనపు ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎసై సుచరిత, భరోసా కోఆర్డినేటర్ సౌమ్య, భరోసా కేంద్రం సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు..

# ఐటిసి సహకారంతో కుచారంలో సీసీ కెమెరాల నిఘా

- 18 సీసీ కెమెరాలు, 2 ఏఎన్‌పీఆర్ కెమెరాలు ప్రారంభం
- నేరాల నియంత్రణ, వాహనాల కదలికలపై నిరంతర నిఘా
- ఐటీసీ సహకారంతో భద్రతా వ్యవస్థ బలోపేతం
- ప్రజలు డ్రగ్స్, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి





**మనోహరాబాద్, ఆగస్టు 8 (జనంసాక్షి):**

సీసీ కెమెరాలు నేరాల నియంత్రణ, నేరస్తుల గుర్తింపు, ప్రజల భద్రతలో కీలక పాత్ర పోషిస్తాయని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, తెలిపారు. ఇందులో భాగంగా ఐటీసీ కంపెనీ సహకారంతో కుచారం గ్రామం, బంగారమ్మ టెంపుల్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన 18 సీసీ కెమెరాలు, 2 ఏఎన్‌పీఆర్ కెమెరాలను ఎస్పీ ప్రారంభించారు.

కుచారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం అని పేర్కొన్నారు. గ్రామానికి వచ్చే వాహనాల రాకపోకలపై నిరంతరం నిఘా ఉంచేందుకు కెమెరాలు ఉపయోగపడతాయని తెలిపారు. నేరాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడంతో పాటు దర్యాప్తులో కీలక ఆధారాలను సేకరించేందుకు సీసీ కెమెరాల దృశ్యాలు ఎంతగానో దోహదపడతాయన్నారు.

అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలను పర్యవేక్షించడంతో పాటు నేరాలు జరగకుండా ముందస్తు నిరోధక చర్యలు చేపట్టేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించ డంలోనూ ఇవి కీలకంగా పనిచేస్తాయన్నారు.

ఏఎన్‌పీఆర్ కెమెరాల ద్వారా వాహనాల నంబర్ ప్లేట్లను గుర్తించే అవకాశం ఉంటుందని, అనుమానాస్పద లేదా నేరాలకు సంబంధం ఉన్న వాహనాలను గుర్తించడంలో ఈ సాంకేతికత పోలీసులకు ఉపయోగపడుతుందని ఎస్పీ తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు. డ్రగ్స్ వినియోగం వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిస్తే 1908కు లేదా సమీప పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్, బ్యాంకు ఖాతా వివరాలను ఇతరులకు వెల్లడించవద్దని, గుర్తుతెలియని లింకులను తెరవవద్దని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు.

ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో ఉపయోగకరమని, మరిన్ని ప్రాంతాల్లో కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారులు, సంస్థలు ముందుకు రావాలని ఎస్పీ కోరారు. కుచారం, బంగారమ్మ టెంపుల్ పరిసరాల్లో కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ఐటీసీ కంపెనీ యాజమాన్యాన్ని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐలు వెంకట రాజా గౌడ్, సందీప్ రెడ్డి, మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్, గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, ఐటీసీ మేనేజర్ ఆనంద్, స్థానికులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ, నేరస్తుల గుర్తింపులో సీసీ కెమెరాలు పాత్ర కీలకం

- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు, ఐపీఎస్



**తూప్రాన్, ఆగస్టు 7(జనంసాక్షి):** నేరాల నియంత్రణ, నేరస్తుల గుర్తింపు, ప్రజల భద్రతలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు. ఇందులో భాగంగా ఐటీసీ కంపెనీ సహకారంతో కుచారం గ్రామం, బంగారమ్మ టెంపుల్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన 18 సీసీ కెమెరాలు, 2 ఏఎన్‌పీఆర్ కెమెరాలను ఎస్పీ ప్రారంభించారు. కుచారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం అని పేర్కొన్నారు. గ్రామానికి వచ్చే వాహనాల రాకపోకలపై నిరంతరం నిఘా ఉంచేందుకు కెమెరాలు ఉపయోగపడతాయని తెలిపారు. నేరాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడంతో పాటు దర్యాప్తులో కీలక ఆధారాలను సేకరించేందుకు సీసీ కెమెరాల దృశ్యాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలను పర్యవేక్షించడంతో పాటు నేరాలు జరగకుండా ముందస్తు నిరోధక చర్యలు చేపట్టేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడంలోనూ ఇవి కీలకంగా పనిచేస్తాయన్నారు. ఏఎన్‌పీఆర్ కెమెరాల ద్వారా వాహనాల నంబర్ ప్లేట్లను గుర్తించే అవకాశం ఉంటుందని, అనుమానాస్పద లేదా నేరాలకు సంబంధం ఉన్న వాహనాలను గుర్తించడంలో ఈ సాంకేతికత పోలీసులకు ఉపయోగపడుతుందని ఎస్పీ తెలిపారు. సీసీ కెమెరాలు ప్రతి యజమాని ఏర్పాటు చేసుకోవాలని దీనివల్ల దొంగతనాలు అరికట్టే అవకాశం ఉందన్నారు ఎక్కడైనా ప్రమాదాలు జరిగినప్పుడు 108 బదులు 112 కు ఫోన్ చేయాలని సూచించారు ఇటీవల నుండి హైబర్ నేరాలు ఆన్లైన్ మోసాలు విపరీతంగా పెరిగిపోయాయని వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలని సైబర్ నేరాలు వల్ల రోజుకు నాలుగు కోట్ల రూపాయలు దోపిడీకి గురవుతున్నాయని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎవరికి ఎలాంటి ఫోన్ నెంబర్ గాని ఓటిపి కానీ చెప్పవద్దని సూచించారు.యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు. మాదిగ ద్రవ్యాలు కు అలవాటు పడకుండా తల్లిదండ్రులు ఎప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని డ్రగ్స్ వినియోగం వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటా మని తెలిపారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిస్తే 1908కు లేదా సమీప పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్, బ్యాంకు ఖాతా వివరాలను ఇతరులకు వెల్లడించవద్దని, గుర్తుతెలియని లింకులను తెరవవద్దని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో ఉపయోగకరమని, మరిన్ని ప్రాంతాల్లో కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారులు, సంస్థలు ముందుకు రావాలని ఎస్పీ కోరారు. కుచారం, బంగారమ్మ టెంపుల్ పరిసరాల్లో కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ఐటీసీ కంపెనీ యాజమాన్యాన్ని ఎస్పీ అభినందించారు. కూచారం తండా డిలై లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు జిల్లా ఎస్పీని కోరారు రెండు నెలలు ఐటిసి వారి సహకారంతో ఏర్పాటు చేస్తామని చెప్పారు ఐటిసి వారు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐలు వెంకట రాజా గౌడ్, సందీప్ రెడ్డి, మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్, గ్రామ సర్పంచ్, రాజనాల చిత్ర రఘు ఉప సర్పంచ్ ఆంజనేయులు పాలకవర్గ సభ్యులు, ఐటీసీ మేనేజర్ ఆనంద్ జాజు ఆనంద్, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరాలి

- ఆగస్టు 10 నుంచి 15 వరకు హర్ ఘర్ తిరంగా యాత్రను విజయవంతం చేయాలి
- బీజేపీ జిల్లా సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ పిలుపు




**మెదక్ బ్యూరో, ఆగస్టు 7 (జనంసాక్షి):** భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 10 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్న హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమాలను విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మెదక్‌లోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమాల నిర్వహణపై జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా ఇన్‌చార్జి బొక్క నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించే హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని సూచించారు. మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించడం, ప్రజా భాగస్వామ్యాన్ని పెంచడం, జాతీయ జెండాల పంపిణీ, జాతీయ పతాకావిష్కరణ, దేశభక్తి కార్యక్రమాలు నిర్వహించడం, ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం వంటి కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టాలని కోరారు.

## పెప్పర్ స్ప్రేతో పుస్తెలతాడు చోరీ..

- 24 గంటల్లో నిందితుల అరెస్టు





**సదాశివపేట, ఆగస్టు 7(జనంసాక్షి):** మహిళ కళ్లలో పెప్పర్ స్ప్రే చల్లి మూడు తులాల బంగారు పుస్తెలతాడు అపహరించిన దంపతులను సదాశివపేట పోలీసులు 24 గంటల్లో అరెస్టు చేశారు. మునిపల్లి మండలం పెద్దగోపాలపురానికి చెందిన కొత్తగోళ్ల బాబు, కవిత దంపతులను సాంకేతిక ఆధారాలతో అదుపులోకి తీసుకుని, వారి నుంచి బంగారు పుస్తెలతాడు, పెప్పర్ స్ప్రే స్వాధీనం చేసుకున్నారు.
పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 5న మార్కెట్‌కు వచ్చిన ముబారక్పూర్-ఏ గ్రామానికి చెందిన మంగళి మల్లమ్మకు కవిత పరిచయమైంది. అనంతరం ఆమెను భర్త బాబుతో కలిసి బైక్‌పై ఇంటి వద్ద దింపుతామని నమ్మించి తీసుకెళ్లారు. వెల్టూర్ దాటిన తర్వాత నిర్మానుష్య ప్రాంతంలో పెప్పర్ స్ప్రే చల్లి ఆమె స్పృహ కోల్పోయిన అనంతరం మెడలోని పుస్తెలతాడు అపహరించి పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలించి నిందితులను పట్టుకున్నారు. కేసును 24 గంటల్లో ఛేదించిన ఎస్సై లక్ష్మారెడ్డి, క్రైమ్ టీం సభ్యులను అభినందించి రివార్డుకు సిఫారసు చేసినట్లు చెప్పారు.

## ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా

- అధికారుల నిర్లక్ష్యంపై భాజపా శ్రేణుల నిరసన



**న్యాల్‌కల్, ఆగస్టు 07, (జనంసాక్షి):** జహీరాబాద్ – బీదర్ రోడ్డు, న్యాల్‌కల్ మండలం, గంగ్వార్ ప్రధాన కోడలి సమీపంలోని రోడ్డుపై ఏర్పడ్డ గొయ్యి, పగుళ్ళు అత్యంత ప్రమాదకరంగా మారాయని.. ప్రాణాలు పోతే తప్ప పట్టించుకోలేని దుస్థితి నెలకొనడంపై మండలంలోని విపక్ష భాజపా శ్రేణులు అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు. గంట వ్యవధిలో వేల సంఖ్యలో వాహనాలు, ప్రయాణికులు రాకపోకలు సాగించే ప్రధాన రోడ్డుపై ఉన్న అత్యంత ప్రమాదకర గుంతలను కనీస మరమ్మత్తులు చేపట్టకపోవడం పట్ల మండల భాజపా పార్టీ అధ్యక్షుడు గంగ్వార్ మల్లేష్, పార్టీ శ్రేణులతో కలిసి గురువారం సాయంత్రం ప్రమాదకరస్థలిని పరిశీలించారు. సంబంధిత అధికారులు వెంటనే దృష్టి సారించి, మరమ్మత్తులు చేపట్టి, ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ప్రభాకర్, నర్సింలు, వేణు గోపాల్ రెడ్డి, అరవింద్, మహేష్, తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీలో చిన్నారులకు అక్షరాభ్యాసం



**చిలప్ చేడ్, 06ఆగస్టు (జనంసాక్షి):** మండల పరిధిలోని సోమక్కపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బెస్త దుర్గాచలం ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించి వారి విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారు.
ఈ సందర్భంగా సర్పంచ్ బెస్త దుర్గాచలం మాట్లాడుతూ ప్రతి చిన్నారి విద్యతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. చిన్నారుల భవిష్యత్తుకు అంగన్వాడీ కేంద్రాలు బలమైన పునాది వేస్తాయని, తల్లిదండ్రులు పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు.

## నిష్పక్షపాతంగా ప్రజలకు సేవలందించాలి

- కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజిరెడ్డి



**హత్నూర, ఆగస్టు 7 (జనంసాక్షి):**
ప్రజా అభీష్టం మేరకు ఎన్నుకోబడిన గ్రామ సర్పంచ్‌లు పార్టీలకతీతంగా నిష్పక్షపాతంగా ప్రజలకు సేవలందిస్తూ గ్రామాలను అభివృద్ధి బాటలో నిలపాలని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు చార్ల మణిదీప్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని విఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వివిధ గ్రామాల సర్పంచ్ లకు సభా వేదికపై వారి చేతుల మీదుగా శాలువాలు గప్పి ఘనంగా సన్మానించారు. గ్రామాల్లో ఉన్న నాయకులు వివిధ పార్టీలపై అసత్య ఆరోపణలు చేస్తూ కాలయాపన చేయకుండా గ్రామాన్ని ఎలా అభివృద్ధి చేసుకోవాలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వారు సూచించారు.

## దళితుల ఇండ్ల కూల్చివేతను విరమించుకోవాలి

- చేర్యాల మున్సిపల్ మిషనర్‌ను ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్



**చేర్యాల, ఆగస్టు 07(జనంసాక్షి):** చేర్యాల పట్టణంలో అంగడి బజార్ – ఆకునూరు రోడ్డు విస్తరణ పేరుతో దళితుల ఇండ్ల కూల్చివేతను విర మించుకోవాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చేర్యాల మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించింది. ఇల్లు కోల్పోతున్న బాధితులు దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యాలయం హైదరాబాద్ కు వెళ్లి ఫిర్యాదు చేయగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్ కు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన శంకర్ చేర్యాల మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసి దళితుల ఇండ్ల కుల్చివేతపై ఆరా తీశారు. దళితుల ఇండ్ల కూల్చివేతను మానుకోవాలని కమిషనర్ కు ఆదేశించగా కమిషనర్ స్పందిస్తూ కూల్చివేత ప్రతిపాదనలు ఏమీ లేవని, దళితుల ఇండ్లను కూల్చివేయబమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాధితులు గుస్క వెంకటేశం, అంజయ్య, గునిగంటి పాల్గొన్నారు.

# పైడిగుమ్మల్ గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంప్

- వందలాది మందికి వైద్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ
- రక్త పరీక్షలు, ఈసీజీ, కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాల పంపిణీ

**కోహీర్, ఆగస్టు 7 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని పైడిగుమ్మల్ గ్రామంలో భట్టు రాజు బెంజిమిన్, జాన్ లివింగ్‌స్టన్ ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ కె.శ్రీకాంత్ సహకారంతో స్థానిక ఎంపీయూపీఎస్ పాఠశాలలో శుక్రవారం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిపుణులైన వైద్యులు గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. మొబైల్ ల్యాబ్ ద్వారా రక్త పరీక్షలు, ఈసీజీ, కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య సేవలను వినియోగించుకున్నారు.



ఈ సందర్భంగా మెడికల్ క్యాంప్ నిర్వహణకు సహకరించిన సంస్థ ప్రతినిధులు, వైద్య బృందం, దాతలు, ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ కె.శ్రీకాంత్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వైద్యులు, సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

- క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో
- ఆగస్టు 10 జైల్ భరోను జయప్రదం చేయాలి

**కొమురవెల్లి (జనంసాక్షి):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక కార్మిక రైతు వ్యవసాయ కార్మిక విధానాలకు నిరసనగా ఆగస్టు 10వ తేదీన జరిగే జైల్ బరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొమరవెల్లి అయినాపూర్ గ్రామాలలో కరపత్రాలు పంపిణీ చేసి చేశారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరి రవీందర్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బుద్ధిపడిగా కృష్ణారెడ్డి గార్లు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు, యువత మహిళలు పేద ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమైన విధానాలను అమలు చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోవడం, కూలి రేట్లు పెరగకపోవడం, మహిళా కార్మికులకు సమాన వేతనాలు అందకపోవడం, భూమిలేని పేదలకు భూ పంపిణీ జరగకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి అమలు చేసి తగిన నిధులు కేటాయించాలని ఉపాధి హామీ పని దినాలు 200 రోజులు పెంచాలని



కొలతలతో సంబంధం లేకుండా కనీస వేతనం 600 ఇవ్వాలనివారు అన్నారు. ఈ కార్యక్రమంలో తేలు ఇస్తారీ బక్కిలి బాలకిషన్ ఆరుట్ల రవీందర్ గాంధారి శ్రావణ్ చారి తాడూరి భరత్ కుమార్ కానుగుల రాజు గ్రామపంచాయతీ కార్మికులు ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# జోగిపేట ఏరియా ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ రమేష్ సస్పెండ్

- ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు

**సంగారెడ్డి జోగిపేట, ఆగస్టు 7 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా జోగిపేట ఏరియా ఆసుపత్రిలో డిప్యూటీ సివిల్ సర్జన్ (జనరల్ మెడిసిన్)గా పనిచేస్తున్న డాక్టర్ రమేష్‌ను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 5న డాక్టర్ రమేష్ తన స్థానంలో మరో వ్యక్తి చేత విధులు నిర్వహింపజేసిన విషయం వెలుగులోకి రావడంతో ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. విచారణలో ఆరోపణలు నిజమని తేలడంతో సస్పెన్షన్ చర్యలు తీసుకున్నారు. డాక్టర్ రమేష్ స్థానంలో విధులు నిర్వహించిన వ్యక్తి రవి అని, అతను సదాశివపేటలో డెంటల్ క్లినిక్



నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రైవేట్ వ్యక్తి చేత వైద్య సేవలు అందించడంపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం జరిగిన విచారణలో వాస్తవాలు బయటపడటంతో డాక్టర్ రమేష్‌ను సస్పెండ్ చేశారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఇలాంటి ఘటన జరగడంపై జిల్లా వైద్య అధికారులపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# గిరిజన హక్కుల పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

**మక్తల్, ఆగస్టు 07(జనంసాక్షి):** ప్రజల సంక్షేమానికి ఉద్దేశించిన చట్టాలు, పథకాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని మక్తల్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే. అవినాష్ అన్నారు. నారాయణపేట జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ ఆదేశాల మేరకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా లింగంపల్లి గ్రామంలో నల్సా పథకంపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జడ్జి కే. అవినాష్ మాట్లాడుతూ చట్టాలపై సరైన జ్ఞానం లేకపోవడం వల్ల చాలామంది తమ హక్కులను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు, గిరిజనులు, మహిళలు, దివ్యాంగులకు డిఎల్ఎస్ఏ ద్వారా ఉచితంగా న్యాయ సేవలు అందిస్తామని తెలిపారు. అనంతరం న్యాయవాదులు మాట్లాడుతూ బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ నేరమని, 14 ఏళ్ల లోపు



పిల్లలకు నిర్బంధ విద్య అందించాలని స్పష్టం చేశారు. మైనర్లు వాహనాలు నడిపితే యజమానులపై చర్యలు ఉంటాయన్నారు. రూ. 3 లక్షల లోపు ఆదాయం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు ఉచిత న్యాయ సహాయం అందుతుందని తెలిపారు. అత్యవసర వేళల్లో చైల్డ్ లైన్ 1098, మహిళా హెల్ప్ లైన్ 181, ఉచిత న్యాయ సహాయం 15100, అత్యవసర సేవలకు 112 నంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ కుమార్, ఎస్ఐ రేవతి, పంచాయతీ కార్యదర్శి నిర్మల, సర్పంచ్ వెంకట్ రాములు గౌడ్, సీనియర్ న్యాయవాదులు దత్తాత్రేయ, ఆడేం శ్రీనివాసులు, సూర్య ప్రకాష్, నరేందర్ సాగర్, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

# రైతుబీమా తరహాలోని గీతా కార్మికులను ఆదుకోవాలి

- సంగం జిల్లా ఉపాధ్యక్షుడు అంజన్ గౌడ్



**న్యాల్‌కల్, ఆగస్టు 07, (జనంసాక్షి):** ఎలాంటి విచారణ చేపట్టకుండానే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు "రైతు భీమా" అందిస్తున్న తరహాలోనే.. కల్లుగీత కార్మికులు మృతి చెందితే "రైతు బీమా" తరహాలోనే నష్టపరిహారాన్ని అందించాలని, రూ:10 లక్షల పరిహారాన్ని అందించి ఆదుకోవాలని జిల్లా కల్లుగీత కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు అంజన్ గౌడ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ నెల18న హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించే కార్యక్రమానికి జిల్లాకు చెందిన గీత కార్మికులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. "బస్సు యాత్ర" కార్యక్రమంలో భాగంగా.. మండలంలోని డప్పూర్ గ్రామ శివారులో గల శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో గోడ పత్రికను ఆవిష్కరించారు. గీత కార్మికులకు ప్రతినెల రూ:4000 పింఛన్ అందించాలని ఉపాధ్యక్షుడు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంగం శ్రేణులు నరసింహ గౌడ్, గణపతి, రవి, విట్టల్, అనంత్, నాగయ్య, రామయ్య, తుకారం, సుభాష్, రవి, పండరి, అశోక్ గౌడ్లు పాల్గొన్నారు.

# చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు సన్మానం

- చేనేతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలి: లింగాల శ్రీనివాస్

**బెజ్జంకి,ఆగస్టు 7,(జనంసాక్షి):** మండలం కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా శుక్రవారం మార్కండేయ దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ బెజ్జంకి టౌన్ అధ్యక్షులు కత్తి రమేష్ ఆధ్వర్యంలో చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో మహాత్మా గాంధీ రాట్నంపై నూలు వడికి,స్వదేశీ భావనను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు స్వాతంత్ర్య సముపార్జనలో చేనేతకు ఎంతో ప్రాధాన్యత కల్పించారని గుర్తుచేశారు. చేనేతలోని ప్రతి నూలుపోగులో కార్మికుల కష్టం,శ్రమ దాగి ఉంటుందని, చేనేత వస్త్రాల్లో భారతదేశ సంస్కృతి,సంప్రదాయాలు ప్రతిబింబిస్తాయని అన్నారు. చేనేత కార్మికులను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను వినియోగిస్తూ చేనేతకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అక్కర్వేణి పోచయ్య,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,వార్డు సభ్యులు బోనగం రమేష్,పూర్మా నారాయణ రెడ్డి,ఇష్కిల్ల పర్ష రాములు,సంగ రమేష్,గుండారం గ్రామ శాఖ అధ్యక్షులు ప్రశాంత్,రవి, బోనగిరి శ్రీనివాస్,బక్కోల్ల రాజలింగంతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కొత్తూర్ (డి)లో యథేచ్ఛగా అక్రమ మట్టి దందా

గ్రామంలోని ఎత్తైన గుట్టలను జేసీబీలు, భారీ యంత్రాలతో రాత్రింబవళ్లు తవ్వి, మైనింగ్, రెవెన్యూ శాఖల అనుమతులు లేకుండానే ప్రతిరోజూ వందలాది టిప్పర్లలో మట్టిని తరలిస్తున్నారని ఆరోపించారు. రాయల్టీ చెల్లించకుండా మట్టిని విక్రయించడం వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం వాటిల్లుతోందని గ్రామస్థులు తెలిపారు.





ప్రైవేట్ రియల్ ఎస్టేట్ వెంచర్ల అవసరాల కోసం గుట్టలను సమతలం చేస్తుండటంతో సహజ వనరులు నాశనమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ వాహనాల రాకపోకలతో గ్రామీణ రహదారులు పూర్తిగా దెబ్బతింటుండగా, దుమ్ము కాలుష్యం కారణంగా గ్రామ ప్రజలు శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొంటున్నారని వాపోతున్నారు. గ్రామం గుండా అధిక వేగంతో టిప్పర్లు తిరుగుతుండటంతో విద్యార్థులు, వృద్ధులు రోడ్లు దాటేందుకు కూడా భయపడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.

పగటిపూట మాత్రమే కాకుండా రాత్రివేళల్లో కూడా లైట్ల వెలుతురులో రహస్యంగా తవ్వకాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఇంత జరుగుతున్నప్పటికీ సంబంధిత మైనింగ్, రెవెన్యూ శాఖల అధికారులు స్పందించకపోవడంపై గ్రామస్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కూడా ఈ అంశంపై స్పందించకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి.

సహజసిద్ధమైన గుట్టలను తవ్వేయడం వల్ల భూగర్భ జలాలపై ప్రతికూల ప్రభావం పడటంతో పాటు పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ మట్టి తవ్వకాలు, రవాణాను వెంటనే నిలిపివేసి, బాధ్యులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## ఈ నెల10న జరిగే "జైల్ బరో"ను విజయవంతం చేద్దాం

- జహీరాబాద్ రైతు సంఘం డివిజన్ కార్యదర్శి సంగయ్య



న్యాల్‌కల్, ఆగస్టు 07(జనంసాక్షి): మండలంలోని గంగ్వార్ ప్రధాన కూడలి వద్ద ఈనెల 10న చేపట్టనున్న "జైల్ బరో" కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండల ప్రజానీకం అధిక సంఖ్యలో తరలిరావాలని వ్యవసాయ కార్మిక సంఘం జహీరాబాద్ డివిజన్ కార్యదర్శి ఎన్.సంగయ్య పిలుపునిచ్చారు. జైల్‌బరో ప్రచార కార్యక్రమంలో భాగంగా.. మండల కార్మిక సంఘం అధ్యక్షుడు ఆనంద్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని కాకి జనవాడ, చీకుర్తి, అమీరాబాద్, ముర్తుజాపూర్, చాల్కి, హుస్సేన్ నగర్, రాఘవపూర్, తదితర గ్రామాల్లో ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో కార్మిక సంఘం శ్రేణులు విజయలక్ష్మి, మీనా, గణపతి, సునీల్, నవీన్, షరీఫ్, కల్లప్ప, మొగులప్ప, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి

హత్నూర, ఆగస్టు 7 (జనంసాక్షి): ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని సాదుల్ నగర్ గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్ఐ శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బోయిని సత్యనారాయణ (38) శుక్రవారం వేకువజామున సమీపంలోని చెట్టి చెరువు వద్దకు కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో జారి పడి నీటమునిగి మృతి చెందాడు. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## యువశక్తి, ఆవిష్కరణలతోనే 'వికసిత భారత్' సాధన

- పాలమూరు వర్సిటీ ఆధ్వర్యంలో 'విజన్ ఇండియా ఏ2047' జాతీయ సదస్సు ప్రారంభం
- కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యాసంస్థల సమన్వయం అవసరం: మంత్రి జూపల్లి కృష్ణారావు



మహబూబ్‌నగర్ బ్యూరో ఆగస్టు 07(జనంసాక్షి): విజ్ఞానం, పరిశోధన, ఆవిష్కరణలు మరియు యువశక్తి సమన్వయంతోనే 'వికసిత భారత్--2047' లక్ష్య సాధన సాధ్యమవుతుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పాలమూరు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో, భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఆర్థిక సహకారంతో కన్హా శాంతివనంలో ఏర్పాటు చేసిన "విజన్ ఇండియా 2047: విజ్ఞానం, ఆవిష్కరణలు మరియు యువశక్తి సాధికారత సమన్వయం" ద్వితీయ జాతీయ సదస్సును శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన రాజ్యంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు మరియు యువత సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. "తెలంగాణ రైజింగ్ ఏ2047" లక్ష్యంలో భాగంగా రాష్ట్రాన్ని 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల జీఎస్‌డీపీగా తీర్చిదిద్దేందుకు క్యూర్, ప్యూర్ , రేర్ ,మహిళా సాధికారత అనే నాలుగు ప్రధాన అంశాల ఆధారంగా ప్రభుత్వం ప్రణాళికలు అమలు చేస్తోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పూస రమేష్ బాబు, సదస్సు కన్వీనర్లు ప్రొఫెసర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ కె. ప్రవీణ, వివిధ విభాగాధిపతులు, దేశనలుమూలల నుంచి వచ్చిన వీసీలు, శాస్త్రవేత్తలు, ఆచార్యులు, పరిశోధకులు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కి యువత దూరంగా ఉండాలి



తూప్రాన్, ఆగస్టు 7(జనంసాక్షి): డ్రగ్స్‌కి యువత దూరంగా ఉండాలని పరికిబండ గ్రామ సర్పంచ్ మోతిబాయి లక్ష్మణ్ సింగ్ అన్నారు. రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు పోలీసులు పర్కిబండ గ్రామంలో నిర్వహించిన డాగ్ స్క్వాడ్ అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పంచాయతీ కార్యాలయం వద్ద మరియు గ్రామంలోని అన్ని కిరాణా దుకాణాల వద్ద ప్రజలకు భద్రత, చట్టాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, హోటల్లు, కిరాణా షాప్‌ల వద్ద డాగ్‌స్క్వాడ్‌తో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

మెదక్ టౌన్, ఆగస్టు 7 (జనంసాక్షి): మైనార్టీలకు సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని మైనార్టీ శాఖ అధికారి ఉపేందర్ ఒక్క ప్రకటనలో తెలిపారు.జిల్లా మైనార్టీ అర్హులైన మైనార్టీ క్రిస్టియన్స్ మెదక్ జిల్లా క్రిస్టియన్ మైనారిటీ దరఖాస్తుదారులకు దరఖాస్తు చేసిన హార్డ్ కాపీలు కార్యాలయంలో సబ్మిట్ చేయాలని తెలియ జేశారు. జిల్లాలోని క్రిస్టియన్ మైనారిటీకి చెందిన అర్హులైన ఆసక్తి గల క్రిస్టియన్ దరఖాస్తుదారులు ఆన్‌లైన్ వెబ్‌సైట్ tsobmms.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు తమ దరఖాస్తుతో పాటు అర్హత పత్రాలను జిల్లా మెదక్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని మా శాఖలో సమర్పించాలని జిల్లా మైనార్టీ శాఖ అధికారి కే.ఉపేందర్ తెలిపారు. చివరి తేదీ: 11-08-2026 సాయంత్రం 5.00 గంటలలోపు. నిర్ణీత గడువులోగా పత్రాలు సమర్పించని దరఖాస్తు తిరస్కరించబడుతుందని దరఖాస్తు సమర్పించిన పక్షంలో పథకం లబ్ది చేకూరదని తెలిపారు.దరఖాస్తులు తిరస్కరించబడుతుందని పూర్తి వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 990830 6332 సంప్రదించగలరని జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి ఉపేందర్ కోరారు.

## చేర్యాలలో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం

- మహిళను ప్రాణాపాయం నుంచి తప్పించిన డాక్టర్



చేర్యాల, ఆగస్టు 07(జనంసాక్షి): చేర్యాల పట్టణంలో అరుదైన, క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తైంది. స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో బుధవారం వైద్యులు అత్యంత నైపుణ్యంతో ఈ ఆపరేషన్‌ను నిర్వహించారు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం బండ నాగారం గ్రామానికి చెందిన 65 ఏళ్ల మహిళ గత కొంతకాలంగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతోంది. వైద్య పరీక్షలు నిర్వహించిన తర్వాత ఆమె గర్భాశయంలో భారీ కణితి ఉన్నట్లు గుర్తించారు. సుమారు 6 కిలోల బరువున్న ఈ కణితి కారణంగా ఆమె ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింది. పరిస్థితి అత్యంత క్లిష్టంగా ఉండటంతో వెంటనే శస్త్రచికిత్స చేయాలని వైద్యులు నిర్ణయించారు. ప్రఖ్యాత సర్జన్ డాక్టర్ బింగి మల్లేశం నేతృత్వంలో వైద్య బృందం సుమారు 3 గంటల పాటు కష్టపడి శస్త్రచికిత్స నిర్వహించారు. వైద్యుల సమన్వయం, నైపుణ్యం వల్ల ఈ క్లిష్టమైన ఆపరేషన్ విజయవంతమైంది. ప్రస్తుతం ఆ మహిళ ఆరోగ్యం స్థిరంగా ఉందని, త్వరలో పూర్తిగా కోలుకునే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్య సిబ్బంది మాట్లాడుతూ, ఇలాంటి పెద్ద కణితులను తొలగించడం చాలా అరుదైన విషయం. సరైన సమయంలో రోగిని ఆసుపత్రికి తీసుకు రావడం వలన ప్రాణాపాయం తప్పిందని, ప్రజలు ఎవరైనా ఆరోగ్యాన్ని లేదా ఏదైనా ఆరోగ్య సమస్యలను ఎట్టి పరిస్థితుల్లో అశ్రద్ధ చేయకూడదని తెలిపారు.

## ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌ను రద్దు చేయాలి

- పాత పద్ధతిలోనే రైతులకు ఎరువులు సరఫరా చేయాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో



చేర్యాల, ఆగస్టు 07(జనంసాక్షి): ఎరువుల విక్రయాల కోసం కేంద్ర ప్రభుత్వం ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ (ఎఫ్ ఎఫ్ ఎస్) డిజిటల్ వ్యవస్థ ద్వారా ఎరువుల విక్రయాలు గ్రామీణ ప్రాంత చిన్న, సన్న కారు రైతులకు అనేక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. పాత పద్ధతి లోనే ప్రభుత్వ వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో రైతులకు యూరియా కాంప్లెక్స్ ఎరువులు అందించే విధంగా చర్యలు తీసుకోని కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ రైతు సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిన్న ,సన్న కారు గ్రామీణ రైతులకు పూర్తిగా ఇబ్బందులకు గురిచేసే విధానమని, చిన్న, సన్న కారు రైతులను వ్యవసాయం నుండి దూరం చేయాలనే కుట్రలో భాగమేనని దీనిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# గద్దర్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం కావాలి

- మెదక్ జిల్లాకు గద్దర్ పేరు పెట్టాలి
- పాఠ్యపుస్తకాల్లో ఆయన జీవిత చరిత్రను చేర్చాలి
- తెలంగాణ సాంస్కృతిక చైర్‌పర్సన్ గుమ్మడి డాక్టర్ వెన్నెల







మెదక్ బ్యూరో, ఆగస్టు 7 (జనంసాక్షి): ప్రజాకవి, ప్రజా గాయకుడు గద్దర్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని తెలంగాణ సాంస్కృతిక చైర్‌పర్సన్ గుమ్మడి డాక్టర్ వెన్నెల అన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన గద్దర్ ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గద్దర్ మూడో వర్ధంతిని పురస్కరించుకొని మెదక్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్న స్థలంలో శుక్రవారం గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వెన్నెల మాట్లాడుతూ.. గద్దర్ తన పాటల ద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రజలను చైతన్యపరిచిన ప్రజా యుద్ధనౌక అని కొనియాడారు. దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా తన ఆట, పాటలతో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని తెలిపారు. అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు గద్దర్ అని అన్నారు.

**మెదక్ జిల్లాకు గద్దర్ పేరు పెట్టాలి...**

మాలల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మల మైసయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బండారు గంగాధర్, సీనియర్ జర్నలిస్ట్ బొందుగుల నాగరాజు మాట్లాడుతూ గద్దర్ జన్మించిన మెదక్ జిల్లాకు ఆయన పేరును అధికారికంగా నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలో గద్దర్ విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, పాఠ్యపుస్తకాల్లో గద్దర్ జీవిత చరిత్రను చేర్చాలని కోరారు. అలాగే హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం గద్దర్ చేసిన పోరాటం, ఆయన సాహిత్యం, పాటల ద్వారా ప్రజల్లో తీసుకొచ్చిన చైతన్యం గురించి విద్యార్థులకు, యువతకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.

**ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సన్మానం...**

ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నర్సింహా చారి, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్‌లను తెలంగాణ సాంస్కృతిక చైర్‌పర్సన్ డాక్టర్ వెన్నెల సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాలల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మల మైసయ్య, సీనియర్ జర్నలిస్టులు ఆకుల పెంటయ్య, బొందుగుల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గంగాధర్, మున్సిపల్ కౌన్సిలర్లు గంట సంపత్, జుబేర్, కాంగ్రెస్ నాయకుడు మహేందర్ రెడ్డి, మెదక్ జిల్లా టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు శంకర్ దాయల్ చారి, సీనియర్ జర్నలిస్టు కే. బాలేశ్వరరావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు రాధాకిషన్, మనోహర్, ఇసాక్, రవిశంకర్, బీఎస్పీ రాష్ట్ర నాయకుడు అప్పాజీపల్లి సురేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు అస్తరు గల్లా బాల్‌రాజు, గజ్జల ప్రేమ్‌కుమార్

## అనారోగ్యంతో మాజీ జడ్పీటీసీ సుంకరి సరిత మృతి

- మాజీ మార్కెట్ చైర్మన్ మల్లేశం గౌడ్‌కు సతివియోగం
- ఆకునూరు గ్రామంలో విషాదఛాయలు



**చేర్యాల, ఆగస్టు 07(జనంసాక్షి):** గత కొన్ని సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన చేర్యాల మాజీ జడ్పీటీసీ సుంకరి సరిత (44) శుక్రవారం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆమె క్యాన్సర్ వ్యాధితో పోరాడుతూ మృతి చెందారు. ఆమె బీఆర్ఎస్ పార్టీ నుండి 2014లో జడ్పీటీసీగా పోటీ చేసి గెలుపొందారు. ఐదు సంవత్సరాలుగా మండలంలో గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సేవలందించి ప్రజల మన్ననలు పొందిన సరిత మృతి పట్ల మండలంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆమెకు భర్త చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## టీబీ రహిత సమాజం కోసం కృషి చేద్దాం



**శివ్వంపేట, ఆగస్టు 7 (జనంసాక్షి):** టీబీ ముక్త్ భారత్ అభియాన్లో భాగంగా 'టీబీ ముక్త తెలంగాణ' కార్యక్రమం కింద శివ్వంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రత్యేక టీబీ ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. టీబీపై అనుమానం ఉన్న వ్యక్తులను గుర్తించి స్క్రీనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డిప్యూటి డీఎంహెచ్‌వో డాక్టర్ సృజనా హాజరై పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీబీ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స అందించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. సమాజాన్ని టీబీ రహిత సమా జంగా మార్చేందుకు ప్రజలు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ శిబిరంలో మొత్తం 111 మందికి (ఏఐ)ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో పనిచేసే మొబైల్ ఎక్స్ రే మిషన్ ద్వారా ఎక్స్ రే పరీక్షలు నిర్వహించగా, మరో 15 మందికి తెమడ పరీక్షలు చేపట్టారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికే ఏఐ ఆధారిత మొబైల్ ఎక్స్ రే మిషన్ ను తీసుకువచ్చి పరీక్షలు నిర్వహించడం, అనుమానితులను త్వరగా గుర్తించే అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమానికి టీం లీడర్ అవనీష్సింగ్ ఆధ్వర్యంలో ఏడుగురు ఎన్సీసీ కెడెట్లు సేవలందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ సాయి సౌమ్య, సీహెచ్ చందర్, హెచ్ఐఓ శ్రీనివాస్, రమేష్, ఎక్స్ రే టెక్నీషియన్ మౌకిత్, ఎన్టీఎస్ మహేష్, రాజు, మధు, సాయిబాబా, శ్రీనివాస్ తో పాటు టీబీ కార్యక్రమ సిబ్బంది పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

**ఉర్కొండ, ఆగస్టు 07,(జనంసాక్షి):** మండలంలోని ఉర్కొండ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని బిసి వసతి గృహంలో మరుగుదొడ్ల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆదేశాల మేరకు 3 లక్షల నిధులు మంజూరయ్యాయని మండల విద్యాధికారి అబ్దుల్ రహీం తెలియజేశారు. వసతి గృహంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించి వెంటనే నిధులు మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం వసతి గృహంలో సుమారు 40 మంది విద్యార్థులు ఉంటున్నారు మరుగుదొడ్ల కొరతతో వారు ఇబ్బంది పడుతుండడంతో కొత్త మరుగుదొడ్ల నిర్మాణం తక్షణమే చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజు సర్పంచ్ రషీద్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ తిలక్, పంచాయతీ కార్యదర్శి ఇబ్రహీం తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. నిధులు మంజూరు కావడంతో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందుతాయని, వారి ఆరోగ్యం, పరిశుభ్రతకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని మండల విద్యాధికారి అబ్దుల్ రహీం, సర్పంచ్ అబ్దుల్ రషీద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తీసుకున్న ఈ నిర్ణయానికి వసతి గృహ విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## గురుకుల పాఠశాలకు పెరిగిన డిమాండ్



**ఎర్రవల్లి, ఆగస్టు7 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా బీచుపల్లి తెలంగాణ గురుకుల విద్యాలయం బాలుర పాఠశాల, కళాశాల మిగిలి ఉన్న 6, 7, 8 తరగతి సీట్ల దాదాపు 350 మంది అప్లై చేసినట్లు సమాచారం. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను పరీక్ష హాలుకు తీసుకొచ్చి పరీక్షలు రాయించారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన జిల్లా ఎన్నికల అధికారి

- జిల్లాలో 30 నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రతిపాదన



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 7 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎన్నికల నిర్వహణను మరింత సమర్థవంతం గా, పారదర్శకంగా చేపట్టడంతో పాటు ప్రతి ఓటరు తన ఓటు హక్కును సులభంగా వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. ఈ మేరకు నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రతిపాదించిన నూతన పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల మార్పులు, పేర్ల సవరణలకు సంబంధించిన అంశాలపై నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 880 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ఓటర్ల సంఖ్య, భౌగోళిక పరిస్థితులు, పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు చేరుకోవాల్సిన దూరం, గ్రామాల విస్తీర్ణం, ప్రజల సౌకర్యం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం మరో 30 కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో భాగంగా ప్రస్తుతం ఉన్న ఐదు పోలింగ్ కేంద్రాల లొకేషన్‌లను మార్చేందుకు ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లోని ఓటర్లకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా ఈ మార్పులు చేపడుతున్నామని చెప్పారు. అలాగే స్థానిక పరిస్థితులు, రెవెన్యూ గ్రామాల పేర్ల మార్పులు, పరిపాలనా అవసరాలను దృష్టిలో ఉంచుకుని రెండు పోలింగ్ కేంద్రాల పేర్లను మార్చే ప్రతిపాదనలు కూడా సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడానికి ఎక్కువ దూరం ప్రయాణించాల్సిన అవసరం లేకుండా చూడడం ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ అన్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం రెండు కిలోమీటర్లకు పైగా దూరంలో ఉన్న ప్రాంతాలను గుర్తించి 27 కొత్త పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించినట్లు తెలిపారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని ఓటర్లు సమీప పోలింగ్ కేంద్రాల్లోనే తమ ఓటు హక్కును సులభంగా వినియోగించుకునే అవకాశం కలుగుతుందన్నారు. అదేవిధంగా ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న మూడు పోలింగ్ కేంద్రాలను గుర్తించి, వాటి విభజనకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ మార్పులతో ఆయా కేంద్రాల్లో ఓటర్ల రద్దీ తగ్గడంతో పాటు పోలింగ్ ప్రక్రియ మరింత సజావుగా సాగేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ ప్రతిపాదనలన్నీ అమల్లోకి వస్తే ప్రస్తుతం ఉన్న 880 పోలింగ్ కేంద్రాల సంఖ్య 910కు పెరుగుతుందని, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటిస్తున్నామని రాజకీయ పార్టీల ప్రతినిధులకు, కలెక్టర్ స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు క్షేత్రస్థాయి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తమ సూచనలు, అభ్యంతరాలు, సలహాలను లిఖితపూర్వకంగా అందజేయాలని కోరారు. అందిన ప్రతి సూచనను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పరిశీలించి, అవసరమైన మార్పులు చేసి తుది ప్రతిపాదనలు ఎన్నికల సంఘానికి పంపనున్నట్లు తెలిపారు.

ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు, వృద్ధులకు అనుకూల ఏర్పాట్లు వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని, నల్లమల్ల అటవీ ప్రాంతంలో ప్రతిపాదించిన పోలింగ్ కేంద్రాలకు ప్రభుత్వ భవనాలు ఉండేలా అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆర్డీవోను ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రతి అర్హత కలిగిన ఓటరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికల శాఖ అన్ని చర్యలు చేపడుతోందన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీల సహకారం అవసరమని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. చిన్నయ్య, ఆర్డీవోలు బన్సీలాల్, అర్చన, యాదగిరి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవికుమార్, జిల్లా ఎన్నికల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు వంశీ, నరేందర్ గౌడ్, నరేందర్ రావు, రామకృష్ణ, బాలకృష్ణ, ఎం.డి. హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. ప్రతిపాదిత పోలింగ్ కేంద్రాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు పలు సూచనలు, అభిప్రాయాలు తెలియజేయగా, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు.

## నాణ్యతతో సమాచారాన్ని పక్కాగా సేకరించాలి

- జనగణన హ్యాండ్‌బుక్ సమాచార సేకరణలో నిర్లక్ష్యానికి తావివ్వొద్దు
- రాష్ట్ర జనాభా లెక్కల సంచాలకులు భారతి హోళికేరి



**మెదక్ బ్యూరో, ఆగస్టు 7 (జనంసాక్షి):** జనగణనకు సంబంధించిన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో నాణ్యతతో, ఖచ్చితత్వంతో సేకరించాలని రాష్ట్ర జనాభా లెక్కల సంచాలకులు భారతి హోళికేరి అధికారులను ఆదేశించారు. జనగణన సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ సమాచార సేకరణపై శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మెదక్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ వివిధ శాఖల అధికారులతో కలిసి ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా జనగణన హ్యాండ్‌బుక్ సమాచార సేకరణ, గౌరవ వేతనాల పంపిణీ తదితర అంశాలపై రాష్ట్ర జనాభా లెక్కల సంచాలకులు సమీక్షించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది సమాచారాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించి, ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేసేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. తొమ్మిది ప్రధాన అంశాలపై సమగ్ర సమాచారం ప్రతి జిల్లాలో జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ రూపొందించేందుకు విద్య, వైద్య సదుపాయాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా, సమాచార వ్యవస్థ, బ్యాంకింగ్, రుణ సదుపాయాలు, విద్యుత్, ఇంధన వనరులు, భూమి, సాగునీటి వినియోగం, వ్యవసాయం, తయారీ, చేతివృత్తులు తదితర అంశాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించాలని భారతి హోళికేరి తెలిపారు. అలాగే గ్రామాలకు సంబంధించిన ప్రత్యేక అంశాలు, ముఖ్యమైన పరిశీలనలు తదితర వివరాలను కూడా నమోదు చేయాలని సూచించారు. పట్టణ ప్రాంతాలకు సంబంధించి పౌర సదుపాయాలు, పరిశ్రమలు, సామాజిక వసతులు, మురికివాడలకు సంబంధించిన సమాచారాన్ని పట్టణ డైరెక్టరీలో నమోదు చేయాలని ఆదేశించారు. సంబంధిత శాఖలు పూర్తి సమాచారం అందించాలి. జిల్లాలోని ఆయా శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని గ్రామ పంచాయతీ అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, సంబంధిత బాధ్యతలు నిర్వహించే అధికారులకు అందించాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలకు సంబంధించిన సమాచారాన్ని బాధ్యతలు నిర్వహించే అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 8 వరకు సేకరణ గ్రామ డైరెక్టరీ సమాచార సేకరణకు గత సంవత్సరం డిసెంబర్ 31ను ప్రామాణిక తేదీగా తీసుకోవాలని తెలిపారు. రెవెన్యూ గ్రామాల వారీగా సమాచారాన్ని క్షేత్రస్థాయిలో సేకరించాలని ఆదేశించారు. ఈ సమాచార సేకరణ ప్రక్రియ ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 8 వరకు కొనసాగుతుందని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ జనగణన హ్యాండ్‌బుక్ సమాచార సేకరణలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, ఎలాంటి లోపాలకు తావులేకుండా పూర్తి సమాచారాన్ని అందించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్‌తో పాటు మెదక్ జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాలలరక్షణ, సాధికారతపై అవగాహన



**మల్దకల్, ఆగస్టు 7(జనంసాక్షి):** మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల రక్షణ, సాధికారత అంశాలపై శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవి సాగర్ ముఖ్య అతిథిగా హాజరై బాలల రక్షణ, హక్కులు,భద్రత,విద్య, వ్యక్తిత్వ వికాసం,బాలల సాధికారత తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలలు తమ సమస్యలను ధైర్యంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎంఈఓ జి. సురేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి సురక్షితమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం కల్పించడం అందరి బాధ్యత అని తెలిపారు.బాలల హక్కులు, భద్రతపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తే తెలంగాణ భవిష్యత్తు

- భూనీడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ



**కొత్తపల్లి, ఆగస్టు7 (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తోంది. విద్యార్థుల విద్యాభ్యాసానికి ప్రోత్సాహం అందించడంతో పాటు తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఈ నేపథ్యంలో భూనీడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి పంపించిన ఉచిత నోట్‌బుక్స్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యలో పెట్టుబడి అంటే రాష్ట్ర భవిష్యత్తులో పెట్టుబడి అని, ప్రతి విద్యార్థి విజయం తెలంగాణ విజయమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రసన్న రాణి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరేష్ యాదవ్, వార్డు సభ్యులు లాలూ భాయ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధికి కౌన్సిల్ ఆమోదం

- రూ.59 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం





**మఖ్తల్, ఆగస్టు 07 (జనంసాక్షి):** మఖ్తల్ పురపాలక సంఘ సాధారణ కౌన్సిల్ సమావేశం చైర్మన్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, నీటి సరఫరా, మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రూ. 59 కోట్లతో చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనులపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించి కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ముఖ్యంగా పట్టణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా మఖ్తల్ పట్టణంలో ఇంటింటి చెత్త సేకరణ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుగా రెండు సూపర్ కేర్ ఈ-ఆటోలను కొనుగోలు చేయడానికి కౌన్సిల్ అనుమతి మంజూరు చేసింది. పట్టణంలోని మొత్తం 16 వార్డులలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరం చేయడానికి ప్రత్యేక సిబ్బందిని కేటాయించడంతో పాటు, డ్రెయిన్ల విస్తరణ పనులకు అవసరమైన నిధులను విడుదల చేయడానికి ఆమోదం తెలిపారు. పారిశుధ్య పనులను మరింత వేగవంతం చేసే లక్ష్యంతో అదనంగా 12 మంది తాత్కాలిక పారిశుధ్య కార్మికులను నియమించాలని నిర్ణయించారు. కొత్తగా నియమితులైన వారితో పాటు పాత సిబ్బంది అందరికీ యూనిఫారాలు, రక్షణ పరికరాలు అందించాలని, ప్రజా ప్రయోజనార్థం నగరంలో కొత్తగా తడి, పొడి చెత్త బిన్లను ఏర్పాటు చేయాలని తీర్మానించారు.

ప్రజలకు ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతరాయంగా తాగునీటిని అందించేందుకు మిషన్ భగీరథ నిర్వహణకు, ఎక్కడైనా లీకేజీలు ఉంటే వాటి మరమ్మతులకు అవసరమైన నిధులను కేటాయించారు. పురపాలక కార్యాలయ నిర్వహణతో పాటు ఐటీ కమ్యూనికేషన్ సేవల నిమిత్తం ప్రతినెలా బిల్లుల చెల్లింపునకు కౌన్సిల్ అంగీకరించింది. ప్రాజెక్ట్ సహాయకులు మినహా ఐటీ నిర్వహణ ప్రక్రియ మరింత సులభతరం చేసేందుకు కంప్యూటర్లు, ప్రొజెక్షన్ పరికరాలు ల్యాప్‌టాప్‌ల కొనుగోలుకు ఆమోదం తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్, ఐటీ డిపార్ట్‌మెంట్ పనులు, కార్యాలయ డిజిటల్ సమాచార నిర్వహణకు అవసరమైన నిధులను సద్వినియోగం చేసుకోవాలని నిర్ణయించారు. ఈ తీర్మానాలన్నింటినీ సకాలంలో పకడ్బందీగా అమలు చేయడం ద్వారా మఖ్తల్ పట్టణంలో పారిశుధ్యం, ప్రణాళికాబద్ధమైన వృద్ధి, మెరుగైన మౌలిక సదుపాయాలు సమకూరి పుర ప్రజల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడతాయని సమావేశం బలంగా ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ సమావేశంలో పురపాలక కమిషనర్ కే.ఎన్.రామయ్య, ఇంజనీర్ కే.వి.నాగేశ్, మేనేజర్ కే.లీలా ప్రసాద్ రావు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**అయిజ, ఆగస్టు 07 (జనంసాక్షి):** కందూరు రామ్ రెడ్డి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఐజ పట్టణం లో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.అలంపూర్ నియోజకవర్గంలో మొదటి రోజు ప్రారంభమైన ఈ కార్యక్రమానికి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ హాజరయ్యారు. ఐజ పట్టణ కాంగ్రెస్ కౌన్సిలర్ లు,కాంగ్రెస్ నాయకులు హాజరయ్యి నేత్ర సమస్యలతో బాధపడుతున్న వారిని వైద్య శిబిరానికి తరలించి పరీక్షలు చేశారు. స్థానిక ఎమ్మార్వో ప్రభుత్వ ఆసుపత్రి వాళ్ళతో మాట్లాడి ఆపరేషన్ కి అవసరం అయ్యే రక్త పరీక్ష బీపీ షుగర్ టెస్టులకు కి అవసరం అయ్యే సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు కౌన్సిలర్‌లు కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించండి

- డీసీసీ అధ్యక్షుడికి జిల్లా ప్రధాన కార్యదర్శి: మహమ్మద్ సలీం వినతి



**నారాయణపేట, ఆగస్టు 7(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేయనున్న నారాయణపేట పిఏసి ఎస్‌అధ్యక్ష పదవికి తన పేరును కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సిఫార్సు చేయాలని కోరుతూ శుక్రవా రం జిల్లా కేంద్రంలోని సీవీఆర్ భవన్‌లో డీసీసీ అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డికి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సలీం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ సలీం మాట్లాడుతూ,గత పదేళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్నానని తెలి పారు.పార్టీ కష్టకాలమైన 2017 నుంచి 2023 వరకు ప్రతిపక్షంలో ఉన్న సమ యంలో నారాయణపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పార్టీ కార్యక్రమాలు, ఆందోళనలు, సభ్యత్వనమోదు,ప్రజా సమస్యలపై పోరాటాల్లో చురుకుగా పాల్గొన్నానని పేర్కొన్నారు.పార్టీ కోసం కష్టపడి పనిచేసిన మాజీ మండల,పట్టణ అధ్యక్షులు సీనియర్ నాయకులకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పిస్తామని ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్‌లు ప్రకటించారని గుర్తు చేశారు.పార్టీ అభి వృద్ధి కోసం నిరంతరం శ్రమి స్తున్ననని,పార్టీకి అందించిన తన సేవలు, విధేయతను పరిగణనలోకి తీసుకుని నారాయణపేట పి ఏ సి ఎస్ అధ్యక్ష పదవికి తన పేరును పార్టీ అధిష్టానానికి సిఫార్సు చేయాలని డీసీసీ అధ్యక్షుడిని కోరినట్లు సలీం తెలిపారు.ం

## పాఠశాల చుట్టూ ముళ్ల పోదలు తొలగింపు



**నారాయణపేట ఆగస్టు7 (జనంసాక్షి):** నారాయణపేట మండలం,సింగారం గ్రామంలో శుక్రవారం పంచాయతీ సిబ్బంది ప్రాథమికోన్నత పాఠశాల ప్రహరీ గోడ చుట్టూ ఉన్న ముళ్ల పోదలను తొలిగించారు.ఇటీవల ఎక్లాస్ పూర్ పాఠశాలలో పాముకాటుకు విద్యార్థి రంజిత్ కుమార్ మృతి ఘటన నేపథ్యంలో అలర్ట్ అయిన సింగారం పంచాయతీ సిబ్బంది ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు.పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ సూచనల మేరకు సింగారం పాఠశాల చుట్టూ ఏపుగా పెరిగిన ముళ్ల పోదలు చెత్త చెదారాన్ని తొలిగించారు.ఈ మధ్యనే పాఠశాల హెచ్‌ఎం జయప్రకాష్ జూలై 28 న జరిగిన గ్రామసభలో పాఠశాల వెనుక నుంచి విషసర్పాలు వచ్చే అవకాశం ఉందని,ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సిబ్బంది కొంతమేరకు గడ్డిపోదలు,చెత్త చెదారాన్ని తొలగించారని, మరింత పని చేయాల్సిన అవసరం ఉందని, ఇకపై ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా పాఠశాల, అంగన్ వాడి కేంద్రంలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేస్తామని కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు.

# నారాయణపేట చేనేతకు దేశ, విదేశాల్లో విశేష ఆదరణ

### ఆధునిక చేనేత కేంద్రం త్వరలో ప్రారంభం...

నారాయణపేటలో ఏర్పా టు చేసిన ఆధునిక చేనేత కేంద్రంలో మగ్గాలు, కుట్టు యంత్రాలు, డైయింగ్ యూనిట్లు ఇప్పటికే సిద్ధం గా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.ఈ కేంద్రాన్ని త్వరలో ప్రారంభించి టెస్కో ఆధ్వర్యంలో నిర్వహించను న్నట్లు పేర్కొన్నారు.మహి ళా సంఘాల భాగస్వా మ్యంతో విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసి చేనేత ఉత్ప త్తులకు మరింత విస్తృత మార్కెట్ కల్పిస్తామని తెలిపారు.జీఐ ట్యాగ్‌తో నారాయణపేట చేనేతకు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు లభించిందని పేర్కొంటూ, ఈ వారసత్వా న్ని భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.దేశ,విదేశాల్లో పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా డిజిటల్ మార్కెటింగ్, ఈ-కామర్స్ ద్వారా విక్రయాలను విస్తరించాలని సూచిం చారు. చేనేత కుటుంబాల యువతకు ప్రత్యేక శిక్షణతో పాటు మహిళా సంఘాల భాగస్వామ్యంతో మార్కె టింగ్ వ్యవస్థను బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. చేనేత రంగ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని స్పష్టం చేశారు.జాతీయ



చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలైన ప్రభు త్వ పాఠశాలల విద్యార్థి నులకు జిల్లా కలెక్టర్ బహుమతులు అందజేశారు. అలాగే పలువురు సీనియర్ చేనేత కార్మికులను శాలు వాలతో సన్మానించి వారి సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీ ఏ పీడీ వెంకట్ రాములు, మున్సిపల్ చైర్‌పర్సన్ కొండా శ్వేతా సత్య యాద వ్, వైస్ చైర్‌పర్సన్ మంజు ల, చేనేత జౌళి శాఖ సహా య సంచాలకులు ద్వారక్, చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మహి ళా సంఘాల సభ్యులు, చేనేత కార్మికులు, యువత పాల్గొన్నారు.

### ప్రజల ఆరోగ్యంలో

## పారిశుధ్యం అత్యంత కీలకం



**వెల్దండ, ఆగస్టు 07 (జనంసాక్షి):** ప్రజా ఆరోగ్యంలో పారిశుద్ధ్యం అత్యంత కీలకమని చెర్కు సర్పంచ్ బచ్చులకూర శ్రీనివాసులు అన్నారు. వర్షాకాలంలో రోడ్లపై వర్షపు నీరు నిలవకుండా అండర్ డ్రైనేజీ కాలువలోకి సఫీగా వెళ్లేందుకు సర్పంచ్,వార్డ్ మెంబర్ కుమారస్వామి శుక్రవారం ఐదవ వార్డులో ప్రత్యేక మరమ్మతు పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ బలురాజు,వార్డ్ మెంబర్లు పురుగుల లాలయ్య, సామ కుమారస్వామి, పురుగుల రమేష్,కేశమోని జంగయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి ఉన్నత చదువులకు దాతల సాయం

- సింగిల్ విండో చైర్మెన్ - జూపల్లి భాస్కర్ రావు



**వెల్దండ, ఆగస్టు 07 (జనంసాక్షి):** కల్వకుర్తి నియోజకవర్గం చారగొండ మండలం గోకారం గ్రామానికి చెందిన బాధగోని కమల్ గౌడ్ (తండ్రి జంగయ్య) బీటెక్ చదువుతున్న విద్యార్థి ఉన్నత చదువులకు దాతలు రూ.60 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు రూ. 30 వేలు, చారగొండ సర్పంచ్ గుండె విజయేందర్ గౌడ్ రూ.20 వేలు,మాజీ ఎంపీటీసీ గోపిడి శ్రీనివాస్ రెడ్డి రూ.10 వేల రూపాయలు ఆ విద్యార్థికి ఆర్థిక సహాయం చేశారు. విద్యాభ్యాసానికి తోడ్పాటుగా నిలిచి సహాయం అందించడం అభినందనీయమని, విద్యార్థి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు దాతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పగడాల ఆంజనేయులు, గోకారం సాయి, ఎర్రవల్లి మాజీ సర్పంచ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు లారీ కింద పడిన మహిళ

- తప్పిన పెను ప్రమాదం
- రోడ్డుపై ఏర్పడిన పెద్ద గుంతలే కారణమంటున్న ప్రజలు




**జడ్చర్ల, ఆగస్టు 7 (జనంసాక్షి):** జడ్చర్ల పట్టణంలోని నాగర్‌కర్నూల్ ప్రధాన రహదారిపై శుక్రవారం జరిగిన ప్రమాదంలో ఒక మహిళ, ఆమె బిడ్డ తృటిలో ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. సిగ్నల్ గడ్డ నుండి నేతాజీ చౌరస్తా వైపు వెళ్తుండగా బేకరీ ఎదురుగా ఈ ఘటన చోటుచేసుకుంది. బైక్‌పై వెళ్తున్న దంపతులు వర్షపు నీటితో నిండి కనిపించకుండా ఉన్న భారీ గుంతను తప్పించే క్రమంలో బైక్ అదుపుతప్పింది. దీంతో బైక్ మీద ఉన్న మహిళ, ఆమె బిడ్డ లారీ కిందకు పడిపోయారు. అప్రమత్తమైన స్థానికులు, వ్యాపారులు వెంటనే స్పందించి లారీ కింద చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తీశారు. స్థానికుల వేగవంతమైన సహాయంతో పెను ప్రమాదం తప్పింది. నాగర్‌కర్నూల్ రోడ్డు నిత్యం వేలాది వాహనాలతో రద్దీగా ఉంటుంది. రహదారి గుంతలమయంగా మారి వాహనదారులకు ఇబ్బందిగా మారింది. వర్షం కురిసినప్పుడు గుంతలు నీటితో నిండిపోవడంతో లోతు తెలియక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే రహదారి అధ్వానంగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కంటే, ముందుగానే గుంతలను పూడ్చి రోడ్డుకు శాశ్వత మరమ్మతులు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

### పిఆర్సి పెండింగ్

## డిఏలు, సిపిఎస్ రద్దు చేయాలి



**మల్దకల్, ఆగస్టు 7 (జనంసాక్షి):** మండలంలో టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వం కార్యక్రమాన్ని శుక్రవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యూఎస్పిసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపు మేరకు చాలా కాలంగా పెండింగ్లో ఉన్న పిఆర్సి పెండింగ్ 6డిఏలు, సిపిఎస్ రద్దు సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నాలుగు దశల ఉద్యమ కార్యక్రమాల్లో భాగంగా గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని వివిధపాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.గోపాల్,జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, మండల అధ్యక్షులు కృపేందర్ పాల్గొన్నారు.

### జాతీయ చేనేత

## దినోత్సవం బైక్ ర్యాలీ విజయవంతం



**అయిజ, ఆగస్టు 7 (జనంసాక్షి):** జాతీయ చేనేత దినోత్సవాన్ని అయిజ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు డాన్ వీరన్న ఆధ్వర్యంలో వహించారు. ఈ ర్యాలీలో చేనేత కార్మికులు, సంఘం పాలకవర్గ సభ్యులు, చేనేత అభివృద్ధిని ఆకాంక్షించే పలువురు పాల్గొన్నారు. అయిజ చేనేత సహకార సంఘం నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా కొనసాగింది. చేనేతకు మరింత ప్రోత్సాహం లభించేలా ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను వినియోగించాలని పిలుపునిచ్చారు.

అనంతరం అయిజ గాంధీచౌక్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి, తెలుగు తల్లి విగ్రహానికి నాలు పోగు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. చేనేత రంగానికి మహనీయుల సేవలను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

ఈ సందర్భంగా డాన్ వీరన్న మాట్లాడుతూ, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి, చేనేత రంగం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరూ ఆదరించి చేనేత కార్మికులకు అండగా నిలవాలని కోరారు.

## పేద ప్రజల ఎన్నో ఏళ్ల కల ప్రజాపాలన సీఎం గారి నాయకత్వంలో నెరవేరినది

**గట్టు, ఆగస్టు 7 (జనంసాక్షి);** గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పరిధిలోని ఆలూరు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఆలూరు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు మహమ్మద్ లకు నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు. ఎమ్మెల్యే గారికి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

**ఎమ్మెల్యే మాట్లాడుతూ....**

నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది. గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న, త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి గారి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు. ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి గద్వాల నియోజకవర్గ



ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలిపారు.

**ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ...**

ఎన్నో ఏళ్ళు గా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎం మరియు మంత్రివర్యులకు మరియు ఎమ్మెల్యే గారికి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ్ ,జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, నాయకులు ఆలూరు రామయ్య శెట్టి, మేస్త్రి తిమ్మప్ప, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలను రక్షిద్దాం బాలికలను చదివిద్దాం..




**టేక్మాల్, ఆగస్ట్ 7(జనంసాక్షి):** టేక్మాల్ మండల పరిధిలోని సాలోజిపల్లి గ్రామంలో బాలికల భద్రత, విద్య ప్రాముఖ్యతపై బేటీ బచావో బేటీ పడావో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా సాధికారత కేంద్రం మెదక్ జిల్లా హబ్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మహమ్మద్ ఇర్షాద్ మాట్లాడుతూ బాలికలను రక్షిద్దాం-బాలికలను చదివిద్దాం అనేది ప్రతి కుటుంబం బాధ్యత అని అన్నారు. బాలికల విద్యతోనే కుటుంబం, గ్రామం, దేశం అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఆడపిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపించాలని, బాల్య వివాహాలను పూర్తిగా నిరోధించాలని సూచించారు. బాలికలపై వేధింపులు జరిగితే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బాలికల హక్కులు, విద్య, ఆరోగ్యం, చట్టపరమైన రక్షణలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సభ్యులు, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని బాలికల సాధికారతకు తమ మద్దతు తెలిపారు.

### సదాశివపేటలో

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు



**సదాశివపేట, ఆగస్టు 7(జనంసాక్షి):** పట్టణంలోని చేనేత సహకార సంఘ భవనంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్, విశిష్ట అతిథిగా సంగారెడ్డి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కొప్పర వెంకట హరికిషన్ హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘం అధ్యక్షుడు చింత గోపాల్, ఉపాధ్యక్షులు చింత ఆనంద్, డైరెక్టర్లుగా వెంకటాపురం నాగేష్, మునిపల్లి రమేష్, గడిల ప్రభాకర్, గోనె శంకర్, చిలువరి రచన, కర్నాటి రుక్మంబై ల ప్రమాణ స్వీకారం గౌరవ అధ్యక్షుడు అంబటి విశ్వనాథం ఆధ్వర్యంలో జరిగింది. చింత గోపాల్ మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం మరింత సహకరించాలని కోరారు. నేతన్నలకు వడ్డీలేని రుణాలు, ముడిసరుకును సబ్సిడీపై అందించడంతో పాటు శిక్షణ శిబిరాలు నిర్వహించాలని, జీవిత బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం చేనేత కార్మికులను చేనేత వస్త్రాలతో సన్మానించారు.

కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు చింత ఆనంద్, మేనేజర్ చిల్వేరి వెంకటేశం, డైరెక్టర్లు, పద్మశాలి సంఘం నాయకులు,మున్సిపల్ కౌన్సిలర్లు, చేనేత కార్మికులు,పద్మశాలి కులబాంధవులు పాల్గొన్నారు.

# పశు వైద్య సేవల లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

- **జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

**మహబూబ్ నగర్ బ్యూరో,**
జిల్లాలో పశుసంవర్ధక శాఖ అమలు చేస్తున్న అన్ని పశు వైద్య కార్యక్రమాలను, పశుసంరక్షణ సేవల లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పశువైద్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో నిర్వహించిన జిల్లా పశు సంవర్ధక శాఖ త్రైమాసిక సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొని మండలాల వారీగా కృత్రిమ గర్భధారణ టీకాల కార్యక్రమం డీ-వార్మింగ్, పశువుల కాస్ట్రేషన్, గడ్డి విత్తనాల పంపిణీ తదితర కార్యక్రమాల పురోగతిని పశు వైద్య అధికారులతో సమీక్షించారు. కొన్ని మండలాల్లో పశు వైద్య అధికారులు లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉన్నారని గమనించిన కలెక్టర్ వాటికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. రానున్న రెండు నుంచి మూడు నెలల్లో అన్ని కార్యక్రమాలను 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. పశువైద్య ఆసుపత్రులు, ఉపకేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, గోపాలమిత్రలు, పారా వెటర్నరీ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలని ఆదేశించారు. ప్రతి కేంద్రంలో హాజరు నమోదు తప్పనిసరిగా నిర్వహించాలని, అనుమతి లేని డిప్యూటేషన్లకు అవకాశం లేదని స్పష్టం చేశారు. పశువుల వ్యాక్సినేషన్, కృత్రిమ గర్భధారణ, డీ-వార్మింగ్ వంటి సేవలపై రైతులకు విస్తృత ప్రచారం నిర్వహించి, శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహించాలని సూచించారు. సంప్రదాయ పద్ధతుల కంటే శాస్త్రీయ పశు వైద్య సేవల వల్ల రైతులకు అధిక ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో మంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో 75 శాతం సబ్సిడీతో అందుబాటులో ఉన్న గడ్డి విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని మండలాల్లో సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను తప్పకుండా పూర్తి చేయాలని పశువైద్య అధికారులకు సూచించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ పశు వైద్య అధికారులు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా అని అడుగగా, చాలా పశు వైద్య కేంద్రాలలో భవనాలు శిథిల అవస్తలో ఉన్నాయని అన్నారు. కొన్ని ప్రాథమిక ఉపపశు వైద్య శాలలో కిటికీలు లేవని, మందులు భద్ర పరిచేందుకు



రిఫ్రిజిరేటర్లు లేవని, అలాగే మహిళా వైద్య అధికారులకు మూత్రశాలలు, మరుగు దొడ్లు లేవని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. దీని పై స్పందించిన కలెక్టర్ వెంటనే పశువైద్య శాలలో మరమ్మత్తులకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. అలాగే ప్రాథమిక పశు వైద్య శాలలో రిఫ్రిజిరేటర్లను త్వరలోనే అందిస్తామని అన్నారు. ముఖ్యంగా అన్ని పశు వైద్య కేంద్రాలలో మూత్ర శాలలు, మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని జిల్లా పశు వైద్య శాఖ అధికారికి కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వెటర్నరీ వైద్య అధికారి డా. జి. శివేంద్రస్వామి, సహాయ సంచాలకులు డా. బాలాజీ, మండల పశువైద్య అధికారులు, గోపాలమిత్రలు, పారా వెటర్నరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం 150 ఏళ్ల సందర్భంగా యువ సమ్మేళనం



**తెలకపల్లి, ఆగస్టు 7 (జనంసాక్షి):** వందేమాతరం గీతం ఆవిర్భవించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 9న మండల కేంద్రంలోని యోగభవన్‌లో నిర్వహించనున్న యువ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాల ఆవరణలో యువ సమ్మేళనానికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు యోగభవన్‌లో యువ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి యువత అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా సహ కార్యవాహ సంగిశెట్టి చంద్రశేఖర్, తెలకపల్లి ఖండ కార్యవాహ మూడవత్ శ్రీనివాసులు, స్వయంసేవకులు యర్రగిన్నెల రవికుమార్, మంద వెంకట్‌రెడ్డి, కాసోజు వెంకటాచారి, ఇరువెంటి సాయిబాబు, యువకులు మావిళ్లపల్లి నరేష్, ఏబీవీపీ నాయకుడు వెల్జాల అరవింద్ పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో ఉపాధి హామీ ఉద్యోగుల నిరసన

- **పే స్కేలు ప్రకటించే వరకు పోరాటం ఆగదు**



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 7 (జనంసాక్షి):** తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించా లని డిమాండ్ చేస్తూ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. నాగర్‌కర్నూల్ క్లస్టర్ పరిధిలోని ఉపాధి హామీ పథకం ఉద్యోగులు స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఉపాధి హామీ పథకం అమలులో క్షేత్రస్థాయిలో కీలకపాత్ర పోషిస్తున్నప్పటికీ తమ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు న్యాయం చేయాలని, తక్షణమే పేస్కేలు ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినదించారు. ప్రభుత్వం తమ సమస్యలపై సానుకూలంగా స్పందించి తక్షణమే పేస్కేలు ప్రకటించాలని వారు కోరారు.
ఈ నిరసన కార్య క్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా జేఏసీ చైర్మన్ ఎన్. బాలయ్య, కంప్యూటర్ ఆపరేటర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మహమ్మద్ ఇసాక్, అడిషనల్ ప్రోగ్రాం అధికారులు రాజేశ్వరి, చంద్ర సిద్ధార్థ, సత్యనారాయణ, సాంకేతిక సహాయకులు రాజేష్, జీవన్ ప్రకాష్, మల్లికార్జున్, మహమ్మద్ రఫీక్, భాగ్యలక్ష్మి, మంజుల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, పేస్కేలు ప్రకటించి తమ సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగులు కోరారు.

## చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వాలు అండగా నిలవాలి



**ధన్వాడ, ఆగస్టు 7 (జనంసాక్షి):** శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో చేనేత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చేనేత కార్మికులు కే. వెంకట రాములు, కే. అనసూయ, కే. శారద, కే. సుజాత, వీరపార్వతమ్మలను జిల్లా అధ్యక్షులు కే. ఉదయభాను, స్థానిక అధ్యక్షులు కే. భాస్కర్, కార్యదర్శి విజయ్ కుమార్ తదితరులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు, కుల పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కే. ఉదయభాను మాట్లాడుతూ చేనేత కార్మికులను ప్రభుత్వాలు అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. పెన్షన్ పథకంలో చేనేత కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్లలో నేతన్నలకు ప్రత్యేక కోటా కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే 'చేనేత బంధు' పేరుతో ఆర్థిక సాయం అందించి నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.

## వ్యవసాయ బోర్ మోటార్ కేబుల్ వైర్ల చోరీలు.. రైతుల్లో ఆందోళన



**కొల్చారం, ఆగస్టు 7 (జనంసాక్షి):** కొల్చారం మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో వ్యవసాయ బోర్ మోటార్లకు సంబంధించిన కేబుల్ వైర్ల చోరీలు పెరుగుతుండడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలు గ్రామాల్లో గుర్తుతెలియని దుండగులు బోర్ మోటార్ల కేబుల్ వైర్లను దొంగిలిస్తూ రైతులకు ఆర్థిక నష్టం కలిగిస్తున్నారు. తాజాగా కొల్చారం పరిధిలోని ఓ వ్యవసాయ పొలంలో బోర్ మోటార్‌కు సంబంధించిన కేబుల్ వైర్లు చోరీకి గురయ్యాయి. ఈ ఘటనపై బాధిత రైతు కొల్చారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వ్యవసాయ ప్రాంతాల్లో వరుసగా కేబుల్ వైర్ల చోరీలు జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. అలాగే రాత్రి వేళల్లో వ్యవసాయ క్షేత్రాల్లో పోలీసుల గస్తీని పెంచి ఇలాంటి చోరీలకు అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### మహిళా సంఘాల
## బలోపేతానికి ప్రభుత్వం కృషి

- **మహిళ సంఘం గోదాంకు భూమి పూజ**



**ఊర్కొండ,ఆగస్టు 07, (జనంసాక్షి);** మండల కేంద్రంలో మండల మహిళా సమాఖ్య సంఘాల ఆహార నిల్వ (గోదాం) భవన నిర్మాన కార్యక్రమం శుక్రవారం రోజు స్థానిక సర్పంచ్ మ్యాకల మంజుల శ్రీనివాసులు భూమి పూజ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మంజుల శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా ఆహార నిల్వ గోదాముల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసిందనీ, గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సమైక్య సంఘాలు తమ వ్యవసాయ ఉత్పత్తులను సురక్షితంగా దాచుకోవచ్చు అని దళారీ వ్యవస్థను అరికట్టి సరైన సమయంలో మెరుగైన ధరలకు ఉత్పత్తులను అమ్ముకునే అవకాశం లభిస్తుంది అని ధాన్యం కొనుగోలు, నిల్వ ప్రక్రియల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ బసవలింగం, ఏఈ శివకృష్ణ, గ్రామపంచాయతీ కార్యదర్శి మంజుల, వార్డు సభ్యులు అభివర్మ, అలివేల ,రాములు, ప్రమోద్ కుమార్, లింగమ్మ, లక్ష్మయ్య, గ్రామస్తులు చంద్రమౌళి, కలీం పాషా, లాలయ్య, నరేష్, పోలే రాములయ్య, మహమ్మద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## జైలు బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- **ఏఐయూకెఎస్ రాష్ట్ర కార్యదర్శి బి.రాము**



**నారాయణపేట, ఆగస్టు 7(జనంసాక్షి):**
అమెరికాతో భారత్ కుదుర్చుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాల నీ, ఇది భారతప్రజానీకానికి వ్యతిరేకమని ఈ ఒప్పందా న్ని వెంటనే రద్దు చేసుకోవా లని ఏఐయుకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బి రాము, సీపీ ఎం జిల్లా కార్యదర్శి వెంక ట్రామి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రద్దు డిమాండ్ చేస్తూ ఈనెల 10న దేశవ్యాప్తంగా జరిగే నిరసనలు, జైలు బరో కార్యక్రమంలో అశేష కార్మిక వర్గం, రైతులు, వ్యవసాయ కార్మికులు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. కార్యక్రమ గోడపత్రికను స్థానిక అంబేద్కర్ భవన్లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో, మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కె. కాశినాథ్, ఏఐయూకెఎస్ జిల్లా అధ్యక్షకార్యదర్శిలు భగవంతు, యాదగిరి, వ్యవసాయ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిల య్య గౌడ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బల్‌రాం, టీయూసిఐ జిల్లా కార్యదర్శి బోయిన్‌పల్లి రాము, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్లకు మద్యం విక్రయాలు..?

**శివ్వంపేట, ఆగస్టు 7 (జనంసాక్షి):** శివ్వంపేట మండలం దొంతి గ్రామంలోని వైన్స్ నిర్వాహకులు మైనర్ యువకులకు మద్యం విక్రయిస్తున్నారంటూ శుక్రవారం తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆరోపించారు. మద్యం కొనుగోలు చేయాలంటే కనీస వయస్సు 21 ఏళ్లు నిండాలనే నిబంధనలు ఉన్నప్పటికి ఆ నిబంధనలు ఉల్లంఘించి 17ఏళ్లు కూడా నిండని మైనార్ల పిల్లలకు మద్యం ఎలా విక్రయిస్తున్నారంటూ తల్లిదండ్రులు ప్రశ్నించారు. ఇప్పటికైనా వైన్స్ నిర్వహకులు నిబంధనలు పాటించాలని గ్రామస్థులు కోరారు. ఇదిలా ఉండగా ఎక్సైజ్ అధికారుల తీరు ఎలా ఉందంటే పైసలిస్తే మాపి లేకుంటే కేసు అన్న చందాన వారి వ్యవహార శైలి తయారైందని పలువురు బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. అసలే తనిఖీలకు రారు, ఒకవేళ వస్తే పై విధంగా వ్యవహరిస్తున్నారని సామాన్యులు చర్చించుకుంటున్నారు.

## ప్రజా,కార్మిక,రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు




**మల్దకల్, ఆగస్టు 7 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా,కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని సిపిఐ జోగులాంబ గద్వాల జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు పిలుపునిచ్చారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని,జీఎస్టీ భారాలను తగ్గించాలని, దేశ సంపదను బడా కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టే విధానాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.సిపిఐ మండల కార్యదర్శిఎల్కూరు రంగన్న ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పాదయాత్ర నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం నుంచి పాత బస్టాండ్ మీదుగా ఎద్దులగూడెం వరకు పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు,కార్యకర్తలు, కార్మికులు,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాటికుంట వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భారత్, ప్రవీణ్,అంబేద్కర్ హమాలీ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు భీమన్న, రాజు,,తిమ్మప్ప,విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు సురేందర్,ఏఐటియుసి నాయకులు రత్నం,తిమ్మప్ప రామాంజనేయులు రాముడు జమ్మన్న అయ్యన్న పాల్గొన్నారు.

## ఆయిల్ బాల్స్‌తో దోమల నివారణ



**తెలకపల్లి, ఆగస్టు 7 (జనంసాక్షి):** వర్షాకాలంలో మురుగునీరు, వర్షపు నీరు నిలిచే ప్రాంతాల్లో దోమల వృద్ధిని అరికట్టేందుకు ఆయిల్ బాల్స్ వేస్తున్నట్లు ఏఎన్ఎం కవిత, హెల్త్ అసిస్టెంట్ సందీప్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని శివాలయం ఎదురుగా నిలిచిన నీటిలో ఆయిల్ బాల్స్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిలిచిన నీటిలో ఆయిల్ బాల్స్ వేయడం వల్ల నీటి ఉపరితలంపై పలుచని పొర ఏర్పడుతుందని తెలిపారు. దీంతో దోమల లార్వాలు, ప్యూపాలు గాలి పీల్చుకోలేక మృతి చెందుతాయని, దోమల వృద్ధి తగ్గడంతో పాటు గుడ్లు పెట్టడం కూడా కష్టమవుతుందని వివరించారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యల్లో భాగంగా డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పుష్ప పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

- చెర్కూర్ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు



**వెల్దండ ఆగస్టు 07 (జనంసాక్షి):** విద్యార్థులకు మెనూ ప్రకారం, నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని చెర్కూర్ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు పరిశుభ్రమైన, పౌష్టికాహారం,అందించడం అందించడం ద్వారా విద్యార్థుల యొక్క శారీరక, మానసిక, ప్రజ్ఞ ఎదుగుదలకు దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ బాలరాజు, ఉప సర్పంచ్ కొండల్,వార్డ్ మెంబర్ సామ కుమారస్వామి,కేశమోని జంగయ్య, మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవనం నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీవో



**కొత్తపల్లి ఆగస్టు7 (జనంసాక్షి):** కొత్తపల్లి మండలంలోని దుప్ప డిగట్టు గ్రామంలో నిర్మాణంలో ఉన్న నూతన గ్రామపంచాయతీ భవనాన్ని శుక్రవారం ఎంపీడీవో కొండన్న పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని తెలుసుకుని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను కూడా పరిశీలించి, పనుల పురోగతిపై ఆరా తీశారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ.30 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, ఆశా వర్కర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పొలంలో రైతు పాఠం..బడిలో బోనాల సందడి!

**కుచినేర్ల పాఠశాలలో వినూత్న కార్యక్రమాలు**



**కేటిదొడ్డి, ఆగస్టు 7 (జనంసాక్షి):** మండలంలోని కుచినేర్ల ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు విద్యతో పాటు సంస్కృతి, వ్యవసాయం పట్ల అవగాహన కల్పించేలా వినూత్న కార్యక్రమాలు నిర్వహించారు. ఒకవైపు వరి పొలాల్లో విద్యార్థులతో స్వయంగా నాట్లు వేయించి రైతు కష్టాన్ని పరిచయం చేయగా, మరోవైపు తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బోనాల పండుగను ఘనంగా నిర్వహించి సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పారు. వరి సాగుపై క్షేత్రస్థాయి అవగాహన కల్పించేందుకు విద్యార్థులను స్థానిక పొలాల వద్దకు తీసుకెళ్లిన ఉపాధ్యాయులు, అన్నం కంచంలోకి రావడానికి రైతు పడే శ్రమను ప్రత్యక్షంగా వివరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మహేష్ మాట్లాడుతూ..పుస్తకాల్లో చదవడం ఒక ఎత్తయితే ప్రత్యక్షంగా అనుభవించడం మరో ఎత్తని, చిన్నప్పటి నుంచే రైతు కష్టాన్ని తెలుసుకుని అన్నం వృథా చేయకుండా ఉండే భావన విద్యార్థుల్లో పెంపొందించడమే ఉద్దేశమని తెలిపారు. వ్యవసాయ ఉపాధ్యాయుడు నరేష్ నారుమడి తయారీ, దమ్ము చేయడం, వరి నాట్లు వేసే విధానం, మొక్కల మధ్య దూరం వంటి అంశాలను క్షేత్రస్థాయిలో వివరించారు. అనంతరం విద్యార్థులు బురదలోకి దిగి రైతులతో కలిసి స్వయంగా వరి నాట్లు వేసి, పంట సాగులో ఎదురయ్యే సవాళ్ల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు.

## ప్రజలకు ప్రభుత్వ పథకాలను చేరవేయడంలో మీడియా పాత్ర కీలకం

- పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్
- నూతన మెదక్ ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి జిల్లా కలెక్టర్ అభినందనలు



**మెదక్ బ్యూరో, ఆగస్టు 7 (జనంసాక్షి):** ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య పాత్రికేయులు వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో ముఖ్య భూమిక పోషిస్తున్నారని పేర్కొన్నారు. నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం మర్యాదపూర్వక భేటీ మెదక్ ప్రెస్ క్లబ్‌కు నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు నర్సింహా చారి, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్‌తో పాటు నూతన కార్యవర్గ సభ్యులు శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులను జిల్లా కలెక్టర్ శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి చేపట్టే కార్యక్రమాలకు సహకరిస్తామని కలెక్టర్ తెలిపారు.

**పాత్రికేయుల సమస్యలపై సానుకూల స్పందన...**

ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు జిల్లాలో పనిచేస్తున్న పాత్రికేయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పాత్రికేయులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు సానుకూలంగా స్పందించిన కలెక్టర్, సాధ్యమైన మేరకు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో మీడియా చేస్తున్న కృషిని కలెక్టర్ అభినందించారు.

**ప్రభుత్వం-ప్రజలకు వారధిగా మీడియా...**

ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజలకు సమాచారం అందించడంలో మీడియా సహకారం మరువలేనిదని కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. అదేవిధంగా ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా వాటి పరిష్కారానికి మీడియా దోహదపడుతోందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చే పాత్రికేయుల సేవలను అభినందించారు.

**నూతనంగా ఎన్నికైన మెదక్ ప్రెస్ క్లబ్ కార్యవర్గం...**

జర్నలిస్టుల సంక్షేమంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## గద్వాల చేనేత బ్రాండ్‌ను కాపాడుకోవాలి: గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



గద్వాల నడిగడ్డ,ఆగస్టు 7(జనం సాక్షి); పట్టు,కాటన్ సమ్మిళితం చేస్తూ గద్వాల చేనేత జరీ చీరలను నేస్తుంటారని, భౌగోళిక గుర్తింపును పొందిన ఈ బ్రాండ్ ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.

శుక్రవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని, త్వరలోనే సంఘాల ప్రతినిధులు బ్యాంకర్లతో సమావేశాలు నిర్వహించి కార్మికులకు రుణాలు ఇప్పించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రవేశపెట్టిన వివిధ పథకాలను అర్హులైన కార్మికులందరూ సద్వినియోగం చేసుకునేలా జియో టాగ్ నెంబర్లను ఇప్పించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రూ. 85 లక్షల విలువైన నేతన్న భద్రత చెక్కును కార్మికులకు అందజేశారు. అంతకుముందు గద్వాలలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు చేనేత దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, జిల్లా చేనేత జౌళి శాఖ ఏడి ఇందిర, పలువురు ప్రజాప్రతినిధులు, చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నేతలు, మాస్టర్ వీవర్స్, చేనేత కార్మిక సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దండలు వేశారు.. తీయడం మరిచారు!

- పీవీ జయంతికి వేసిన పూలమాలలు నెలన్నర దాటినా తొలగించని వైనం
- ఇదేనా పట్టణ స్వచ్ఛత.. ఇదేనా సుందరీకరణ? అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం




**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 7 (జనంసాక్షి):** దేశ నాయకుల జయంతులు, వర్ధంతుల సందర్భంగా వారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత. అయితే నివాళులు అర్పించిన అనంతరం ఆ పూలమాలలను తొలగించి, విగ్రహాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యతను ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు పూర్తిగా విస్మరిస్తున్నారనే విమర్శలు నాగర్‌కర్నూల్ పట్టణంలో వినిపిస్తున్నాయి. గత జూన్ 28న మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, కీర్తిశేషులు పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా నాగర్‌కర్నూల్ పట్టణ కేంద్రంలోని ఆయన కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్, వైస్ చైర్మన్ బాదం రమేష్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అయితే జయంతి కార్యక్రమం ముగిసి నెలన్నర దాటుతున్నా.. అప్పట్లో వేసిన పూలమాలలను మాత్రం తొలగించకపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. నివాళులు అర్పించడం ఎంత ముఖ్యమో.. ఆ మహనీయుల విగ్రహాలను నిత్యం పరిశుభ్రంగా, గౌరవప్రదంగా ఉంచడం కూడా అంతే ముఖ్యమని పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. పూలమాలలు ఎండిపోయి, శిథిలావస్థకు చేరిన తర్వాత కూడా వాటిని తొలగించకపోవడం దేశ నాయకుల పట్ల ఉన్న గౌరవాన్ని ప్రశ్నార్థకం చేస్తోందని సామాజిక కార్యకర్తలు విమర్శిస్తున్నారు.

**విరిగిన విగ్రహాలకు మరమ్మతులు చేయడం అభినందనీయం...**

పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో విరిగిపోయిన దేశ నాయకుల విగ్రహాలకు మరమ్మతులు చేయడం, వాటిని పునరుద్ధరించడం అభినందించదగ్గ విషయమేనని ప్రజలు అంటున్నారు. అయితే విగ్రహాలకు మరమ్మతులు చేయడంతోనే బాధ్యత పూర్తికాదని, పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న అన్ని దేశ నాయకుల విగ్రహాలను క్రమం తప్పకుండా శుభ్రపరచి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఉందని వారు సూచిస్తున్నారు. ప్రజాపాలనలో పట్టణ సుందరీకరణకు, పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ కళ్లముందే దేశ నాయకుడి విగ్రహానికి వేసిన పూలమాలలు రోజుల తరబడి అలాగే ఉండటం పట్టణ స్వచ్ఛతపై ప్రశ్నలు తలెత్తేలా చేస్తోందని ప్రజలు అంటున్నారు.

**సుందరీకరణ ప్రచారానికే పరిమితమా?**

పట్టణ అభివృద్ధి, సుందరీకరణ, స్వచ్ఛత కార్యక్రమాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని పట్టణవాసులు కోరుతున్నారు. ముఖ్యంగా దేశ నాయకుల విగ్రహాలు ఉన్న ప్రాంతాలను గౌరవప్రదంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్ది.. అక్కడ నిత్యం పరిశుభ్రత ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. జయంతులు, వర్ధంతుల సందర్భంగా విగ్రహాలకు పూలమాలలు వేసి ఫొటోలు దిగడం మాత్రమే కాకుండా.. ఆ తర్వాత కూడా వాటి నిర్వహణపై దృష్టి పెట్టాలని సామాజిక కార్యకర్తలు సూచిస్తున్నారు. పూలమాలలు వేసిన వెంటనే వాటిని తొలగించేలా సంబంధిత సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో పాటు, పట్టణంలోని అన్ని విగ్రహాల పరిశుభ్రతను పర్యవేక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దేశ నాయకులకు నివాళి అంటే విగ్రహాలకు పూలమాలలు వేయడమే కాదు అని వాటిని గౌరవంగా, పరిశుభ్రంగా కాపాడుకోవడం కూడా మన కర్తవ్యమేనని పట్టణ ప్రజలు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు స్పందించి పీవీ నరసింహారావు విగ్రహంతో పాటు పట్టణంలోని అన్ని దేశ నాయకుల విగ్రహాల పరిశుభ్రత, సుందరీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు.

## అడ్డాకుల బీసీ కాలినీలో సిసి రోడ్డు ధ్వంసం

- రాకపోకలకు ఇబ్బందులు పట్టించుకోని అధికారులు

**అడ్డాకుల, ఆగస్టు 7 (జనంసాక్షి):**



అడ్డాకుల గ్రామపంచాయతీ, సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బీసీ కాలనీలో సీసీ రోడ్డు దెబ్బతిన్నప్పటికీ వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు.

ప్రధాన రహదారి అడ్డాకుల నుండి పెద్ద మునగల్చేడు వరకు వాహనాలు రాకపోకలు ఉంటాయి. ప్రభుత్వ నిధులతో నిర్మించిన రహదారి ధ్వంసమై సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు ఏ విధమైన మరమ్మతులు చేపట్టలేదు అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దెబ్బతిన్న రహదారికి తక్షణమే మరమ్మతులు చేపట్టి ప్రజలకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రధాన రహదారిని పరిరక్షించ ˊడం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత అని అధికారులు ఇకనైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## పేదలకు బాసటగా ముఖ్యమంత్రి సహాయ నిధి



**కొత్తపల్లి, ఆగస్టు7 (జనంసాక్షి):** పేద ప్రజలకు అండగా నిలుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోంది. ఇందులో భాగంగా కొత్తపల్లి మండలం ఎక్కమేడు గ్రామానికి చెందిన కలాల్ మొగులప్పకు వైద్య చికిత్స నిమిత్తం ఎల్‌ఓసీ ద్వారా రూ. 4,50,000 మంజూరయ్యాయి.

ఈ చెక్కును కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతి రెడ్డి చేతుల మీదుగా ఎక్కమేడు సర్పంచ్ మౌనిక రాజు, ఉప సర్పంచ్ ఎస్. వెంకటరెడ్డి, శివ, నీల మల్లప్ప, పాషా, కలాల్ రాజు తదితరులు లబ్ధిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూత అందించడం పట్ల లబ్ధిదారుడి కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఏఎన్ఎం నిరంజనమ్మ ఎంపిక



**తెలకపల్లి, ఆగస్టు 07 (జనంసాక్షి):** మండల పరిధిలోని ఆలేరు గ్రామ ఆరోగ్య ఉపకేంద్రంలో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న అలువాల నిరంజనమ్మ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 8న హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ ప్రధాన అథ్లెటిక్స్ స్టేడియంలో నిర్వహించనున్న తెలంగాణ 12వ రాష్ట్రస్థాయి జావెలిన్ డే సెలబ్రేషన్, పురుషులు, మహిళలు, సబ్‌జూనియర్, జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఆమె మహిళల విభాగం జావెలిన్ త్రో లో పాల్గొననున్నారు. గత నెల 6న కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అథ్లెటిక్స్ మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో నిరంజనమ్మ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. గౌరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆమె రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణమని బొప్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుంపల్లి నాగేశ్వరి తెలిపారు. నిరంజనమ్మ ఎంపిక పట్ల వైద్యాధికారి, ఆరోగ్య సిబ్బంది, గ్రామ ప్రజలు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకం సాధించాలని ఆకాంక్షించారు.

## రోడ్డుపై వరినాట్లు వేసి బీజేపీ ఆందోళన



**జడ్చర్ల, ఆగస్టు 7 (జనంసాక్షి):** మున్సిపల్ పరిధిలోని నేతాజీ రోడ్డులో రోడ్లు నీటితో నిండి బురదమయంగా మారడంతో స్థానికులు పడుతున్న ఇబ్బందులపై బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వినూత్న నిరసన చేపట్టారు. శుక్రవారం రోడ్లపై నిలిచిన బురదలోనే వరి నాట్లు నాటి అధికారుల తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేసి, రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ప్రతి వర్షాకాలంలోనూ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని నాయకులు విమర్శించారు. కార్యక్రమంలో బీజేపీ జడ్చర్ల పట్టణ అధ్యక్షుడు ఎడ్ల అమర్నాథ్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకట్, మల్లేష్, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు ఎం.బి. బాలకృష్ణ, ముచ్చర్ల కృష్ణయ్య, నాగరాజు, కొంగలి శ్రీకాంత్, శ్రీనాథ్, పిట్టల నరేష్, కుమార్, మురళీ కృష్ణ, గొల్లపల్లి శ్రీను, గుండప్ప గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పనిసరిగా ఫ్రైడే - డ్రైడే పాటించాలి



**జడ్చర్ల, ఆగస్టు 7 (జనంసాక్షి):**


వర్షాకాల వ్యాధులు ప్రబలకుండా ప్రతి శుక్రవారం గ్రామాల్లో ఫ్రైడే - డ్రైడే పాటించాలని జడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన జడ్చర్ల మండలంలోని కొడ్గాల్ గ్రామంలో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. అనంతరం స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాల.కళాశాలను సందర్శించి విద్యార్థుల వసతులు, పరిశుభ్రతను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం పరిసరాల్లోని నీటి నిల్వ పాత్రలు, కూలర్లు, పాత టైర్లను ఖాళీ చేసి పొడిగా ఉంచడం ద్వారా దోమల వృద్ధిని అరికట్టవచ్చన్నారు. పంచాయతీ కార్యదర్శులు, ఆశా, ఏఎన్ఎమ్‌లు ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. డ్రైనేజీల శుభ్రత, బ్లీచింగ్ పౌడర్ లేదా యాంటీ లార్వా ఆయిల్ పిచికారీ పనులను ముమ్మరం చేయాలని, తాగునీటి ట్యాంకులకు క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాయి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## జూరాల నీరు వ్యవసాయానికి కాదు

- రైతులకు నీటిపారుదల శాఖ హెచ్చరిక
- వరద తగ్గిన వెంటనే నీటి విడుదల ఆపేస్తాం - రైతులు పంటల కోసం ఆశించవద్దు - సూపరింటెండింగ్ ఇంజనీర్, పెబ్బేరు

**శ్రీరంగాపూర్, ఆగస్టు 8 (జనంసాక్షి):**



ఎల్నినో ప్రభావంతో వర్షాలు లేకపోవడంతో జూరాల ప్రాజెక్టు నుండి చెరువులు నింపడం మరియు తాగునీటి అవసరాల కోసం మాత్రమే కాల్వల ద్వారా నీటిని విడుదల చేస్తున్నామని నీటిపారుదల శాఖ స్పష్టం చేసింది. వాతావరణ శాఖ అంచనా ప్రకారం తిరిగి వరదలు వచ్చే అవకాశం లేకపోవడంతో వరద ప్రవాహం తగ్గగానే నీటి విడుదలను ఆపివేస్తామని పెబ్బేరు నీటిపారుదల సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శేఖర్ తెలిపారు. రైతులు ఈ నీటిని పంటల కోసం ఆశించవద్దని, పూర్తి పంటకాలానికి నీరు ఉంటుందని భావించవద్దని ఆయన కోరారు.

## విద్యుదాఘాతంతో .. విషాదం

**పాపన్నపేట, ఆగస్టు 7 (జనంసాక్షి) :**



కుర్తివాడ గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. కుమ్మరి ఏగొండకు చెందిన పాడి ఆవు మేత మేస్తుండగా గురువారం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ శ్రీధర్,పంచాయతీ కార్యదర్శితో కలిసి ఘటనాస్థలికి చేరుకుని విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సుమారు రూ. 1 లక్ష విలువ చేసే పాడి ఆవు మృతి చెందడంతో తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు .

# హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



- **అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే.అవినాష్**

**నారాయణపేట, ఆగస్టు 7(జనంసాక్షి):** గిరిజనులు తమ హక్కు లు,చట్టాలపై అవగాహన కలిగి ఉండాలనీ అప్పుడే న్యాయం జరుగుతుందని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే.అవినాష్ అన్నా రు.నారాయణపేట జిల్లా న్యాయసేవా అధికార సంస్థ డి.ఎల్.ఎస్.ఏ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లామక్తల్ మండలంలోని లింగం పల్లి గ్రామంలో ప్రపంచ ఆదివాసీ ప్రజల అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా, గిరిజన ప్రాబ ల్య ప్రాంతాలలోని గిరిజన ప్రజల ప్రయోజనం కోసం, మేము నల్సా ( గిరిజన హక్కుల పరిరక్షణ, అమలు) పథకం , 2015 పై ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే.అవినాష్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా మాట్లాడు తూ గిరిజన సంక్షేమాన్ని ప్రోత్సహించడంలో డిఎల్ఎస్ఏ పాత్ర ప్రజల సంక్షేమం కోసం అనేక చట్టాలు, పథకాలు ఉన్నాయన్నారు. వాటి గురించి ప్రతి పౌరుడికి, ముఖ్యంగా గిరిజన, వెనుకబడిన ప్రాం తాల ప్రజలకు పూర్తి అవగా హన ఉండాలన్నారు. చట్టాల గురించి తెలియకపోవడం వల్ల చాలామంది తమ కు రావాల్సిన హక్కులు, సౌకర్యాలు పొందలేకపోతున్నారు అని అన్నారు. గిరిజ నుల ప్రయోజనాల కోసం కేంద్ర న్యాయ సేవా అధికార సంస్థ నల్సా ద్వారా అనే క పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. వీటి తో పాటు వృద్ధుల పథకా లు, రైతు సంక్షేమ పథకాలు, కట్న నిషేధ చట్టం, చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ గురించి కూడా గ్రామస్తులకు వివ రించారు. వరికైనా చట్టపర మైన సమస్యలు ఉంటే భయపడకుండా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. పేదలు, గిరి జనులు, మహిళలు, దివ్యాంగులకు పూర్తిగా ఉచితంగా న్యాయ సహా యం అందిస్తామని చెప్పా రు. గిరిజన హక్కుల పరిరక్షణ ప్రాముఖ్యత రాజ్యాం గలో అందరికి ప్రధాన హక్కులు,మానవ హక్కు లు, పౌర హక్కులు, విని యోగదారుల హక్కులు, స్త్రీ హక్కులు, బాలల హక్కులు, వైకల్యం హక్కు లు, స్వేచ్ఛ హక్కు, సమా చార హక్కులు, సీనియర్ సిటిజన్ హక్కులు, ట్రాఫి కింగ్ హక్కులు, మహిళా హింస, మానవ హక్కులూ సమాన అవకాశాలు కల్పించిందన్ని అన్నారు. న్యాయ వాదులు మాట్లాడుతూప్రజలు చట్టాలపై అవగాహ న కలిగి ఉన్నప్పుడే ప్రజ లందరు తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్మూలనా, భూమి తాగదాలు,ఆస్తి తాగదాలు, సంక్షేమ పథకాలు, సామా జిక భద్రతా, వివిధ ప్రభుత్వ పథకాలు, అక్షరాస్యత, చట్టపరమైన అవగాహన, ముఖ్యంగా, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కు లు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వ హణ ఆడది ఆభాల కాదు ఆదిశక్తి, స్త్రీ పురుష ఆధి కృత, వరకట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డీగే హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్, వృద్ధుల సమస్య లు ఆర్థిక సమస్యలు, ఉపా ధి నష్టం, రైతు చట్టాలు విత్తనాల చట్టం, ఎరువులు పురుగుల మందు చట్టం, వినియోగ దారుల రక్షణ చట్టం, నిత్యావసరాలు సరుకుల చట్టం, దీనికి సంబంధించే డీలర్ గానీ ఇతరులు గానీ బండికి సంబంధించిన లైసెన్స్ ను కలిగి వుండాలన్నారు. లేదంటే చట్టం వారిని శిక్షిస్తుందన్నారు. ఆదాయ లోపం, ఆర్థిక అభద్రత వంటి సమస్యలు పెద్దల వేధింపుల సమస్యలు మొదలైన వాటికి సంబం ధించిన సమస్యలను వృద్ధు లు గౌరవంగా, భద్రతతో జీవించగలగాలి, దోపిడీ, మానసిక,శారీరక వేధింపులకు ప్రయోజనాలపై అవ గాహన, న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, మూడు లక్షల లోపు సంవత్సరాల ఆదాయం కలిగిన బీసీలకు ఉచిత న్యాయ సేవలు అందుతా యన్నారు. ఆయా చట్టాలు హక్కుల పట్ల కార్మికులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సూచించా రు. (14 సం॥రాల) లోపు బాల-బాలికలకు ఉచితంగా విద్యను అందించాలనీ మైనర్ (18 సం॥రాలలోపు బాల బాలికనులు ఏ వాహనాలు నడుపకూడదు అలా నడిపిస్తే పిల్లలకు కాకుండా ఆ బండి యజ మానికి శిక్ష పడుతుంది అన్నారు.

పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి, ఆ పథకాలను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహిం చడం.పథకాలకు దరఖాస్తు చేసుకోవడంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించ డానికి ఉచిత న్యాయ సహా యాన్ని అందించడంజ రుగుతుందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడటం, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా చేయ డం గురించి తెలిపారు.

మీకు ఎలాంటి అనుమానా స్పద కార్యకలాపాలు కని పిస్తే ప్రతి మహిళా, సీనియర్ సిటిజన్స్ తో ఉండ వలసిన హెల్ప్‌లైన్ నంబర్లు: 1098 – చైల్డ్ హెల్ప్‌లైన్ (24x7), 181 – మహిళా హెల్ప్‌లైన్, 15100 – ఎం ఎ ఎల్ ఎస్ ఎ ఉచిత న్యాయ సహాయం, 112 – అత్యవసర సేవ టోల్-ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో రమేష్ కుమార్, పంచాయతి సెక్ర టరీ నిర్మల, సీనియర్ న్యాయవాదులు దత్తాత్రే య, ఆడేం శ్రీనివాసులు, సూర్య ప్రకాష్, నరేదర్ సాగర్, క్రాంతి కుమార్ , పోలీస్ అధికారులు ఎస్ఐ రేవతి, సర్పంచ్ వెంకట్ రాములు గౌడ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థి మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

- **జిల్లా కేంద్రంలో ఆస్పత్రి లేకపోవడంతోనే విద్యార్థి మృతి కుటుంబాన్ని ఆదుకోవాలి**
- **బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావునామాజీ**

**నారాయణపేట ఆగస్టు 7(జనంసాక్షి):** నారాయణపేట మండల ఏక్లాస్పూర్ ప్రభుత్వ పాఠ శాలల్లో పాముకాటుకు మృతి చెందిన 3తరగతి చదువుతున్న రంజిత్ మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ డిమాండ్ చేశారు.స్థానిక అప్పంపల్లి జిల్లా ప్రభుత్వ మెడికల్ ఆసుపత్రి లో సరైన చికిత్స అందక వైద్యుల నిర్లక్ష్యం వల్ల చనిపోవడం ఎంతో దిగ్భ్రాంతి కలిగించిం దన్నా రు.శుక్రవారం నారాయణ పేట జిల్లా బిజెపి అధ్య క్షుడు సత్య యాదవ్ ఏక్లాస్ పూర్ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, బీజేపీ జిల్లా నాయకులు సాయి బన్న, మీడియా కన్వీనర్ కిరణ్ డగే ముఖ్య నాయకులతో కలిసి విద్యార్థి భౌతిక కాయాన్ని నారాయణపేటలో ఉన్న పోస్టుమార్టం సెంటర్‌లో సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు. విద్యార్థి తండ్రిని కుటుంబ సభ్యులను పరామర్శించారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి లేకపోవడంతో సరైన సమయంలో చికిత్స అందకపోవడం వల్లే విద్యార్థి మృతి



చెందాడని అందుకు ప్రభుత్వమే బాధ్యత వహిం చాలని డిమాండ్ చేశా రు.అప్పక్ పల్లిలో ఉన్న జిల్లా ఆస్పత్రిలోనూ విద్యార్థికి సకాలంలో చికిత్స అందించకపోవడంతో మృతి చెందాడని ఇది డాక్టర్ల నిర్లక్షమని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో చని పోయిన ఆ విద్యార్థి కుటుం బానికి ప్రభుత్వం పదిలక్షల ఎక్సగ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రజలకోసం వారి ఆరోగ్యంకోసం ప్రభుత్వ ఆసుపత్రికి తిరిగి ప్రారంభించకపోతే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రపరిణామా లు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు.

# ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు రెడ్డి పై క్రిమినల్ కేసులు



**అమీన్పూర్, ఆగస్టు 07(జనంసాక్షి):**గతంలో అమీన్పూర్ ఇన్స్పెక్టర్‌గా పనిచేసిన శ్రీనివాసులు రెడ్డి పై అమీన్పూర్ పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. అమీన్పూర్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం.. బీరంగూడ జయలక్ష్మి నగర్‌లో నివాసముంటున్న ఒక మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ఫిర్యాదు ప్రకారం, గతంలో కుటుంబ తగాదా విషయంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు రెడ్డి తనకు న్యాయం చేస్తానని నమ్మబలికి, తన సమ్మతి లేకుండా లైంగికంగా వేధించి, దాని ఫలితంగా గర్భం దాల్చిన తరువాత బలవంతంగా గర్భస్రావం చేయించాడని, అదేవిధంగా తాను పిలిచినప్పుడల్లా రావాలని బెదిరించడంతో పాటు దాడి చేసి గాయపరిచాడని, తన వద్ద నుండి డబ్బులు కూడా తీసుకున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. అట్టి ఫిర్యాదు ఆధారంగా భారతీయ న్యాయ సంహిత (BNS) సెక్షన్లు 64, 68, 74, 75, 77, 78, 89, 115, 308, 351 మరియు సమాచార సాంకేతిక చట్టం (IT Act) సెక్షన్లు 66, 67 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం



**మెదక్, ఆగస్టు 7(జనంసాక్షి):** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు పోలీస్‌శాఖ ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా జాతీయ రహదారి NH-44పై ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, అక్కడ భద్రతా చర్యలను పటిష్టం చేసేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపడుతున్నారు. మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు బంగారమ్మ టెంపుల్, కుచారం గ్రామం వద్ద ఉన్న బ్లాక్‌స్పాట్‌లను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలకు కారణమవుతున్న పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా NH-44 నుంచి గ్రామాలకు వెళ్లే అనుసంధాన రహదారులు, డివైడర్ ఓపెనింగ్‌లు, వాహనాలు యూటర్న్ తీసుకునే ప్రాంతాలపై ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు.

**NHAI అధికారులతో సమీక్ష...**

రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పీ NHAI రీజినల్ మేనేజర్ రంగారావుతో చర్చించారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. డివైడర్ ఓపెనింగ్‌లు, గ్రామాల అనుసంధాన రహదారుల వద్ద వాహనాల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలను పోలీస్, NHAI అధికారులు సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలని ఎస్పీ సూచించారు. రహదారులపై ప్రమాదాలకు కారణమయ్యే అంశాలను ముందుగానే గుర్తించి వాటిని పరిష్కరించడం ద్వారా ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ పరిశీలనలో డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐలు వెంకట రాజా గౌడ్, సందీప్ రెడ్డి, మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్‌తో పాటు NHAI అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత..

- **పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**
- **బీరంగూడ డివిజన్లో రూ.8.55 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం..**



**అమీన్పూర్, ఆగస్టు 07, (జనంసాక్షి):** ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని..ప్రజా సమస్యల పరిష్కారానికే అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం బీరంగూడ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో రూ. 8.55 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నూతన కాలనీల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రతి కాలనీ సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలను దశలవారీగా అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుంటూ అభివృద్ధి పనులకు రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. ప్రజల సహకారంతో పటాన్చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, డి ఈ వెంకటరమణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కృష్ణ, మల్లేష్, గోపాల్, బాశెట్టి కృష్ణ, తులసి రెడ్డి, జగదీష్, దాసు, మల్లేష్, శ్రీనివాసరెడ్డి, సునీత, శ్రీకాంత్, గోవింద్, జ్ఞానేశ్వర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.